మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట





మొబైల్ క్యాంటిన్ వాహనాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే

### ఇందిరా మహిళ శక్తితో

# ఆర్థిక ప్రగతి

### దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

**దేవరకద్ర, సెప్టెంబరు 26 ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న ఇందిరా మహిళాశక్తి పథకంతో మహిళలు ఆర్థికంగా ప్రగతి సాధిస్తున్నారని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ గ్రామానికి చెందిన లబ్ధిదారులైన ముబీనా బేగంకు ఇందిరా మహిళా శక్తి పథకం కింద పది లక్షల మొబైల్ క్యాంటీన్ వాహనాన్ని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల ఆర్థిక ప్రగతి కోసం ప్రజా ప్రభుత్వం ఇందిరా మహిళ శక్తి పథకాన్ని అమలు చేస్తుందని వివరించారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో మొబైల్ క్యాంటీన్ వాహనం, సోలార్ ప్లాంట్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, పిండి గిర్ని, డైయిరీ యూనిట్, ఇతర స్వయం ఉపాధి పథకాలతో ఆర్థికంగా భరోసా అందిస్తుందని వెల్లడించారు. దేవరకద్ర మండలం, కోయిల్ సాగర్ గ్రామానికి చెందిన ముబీనాకు మొబైల్ క్యాంటీన్ వాహనాన్ని అందించడంతో తాము ఉపాధిపొందుతూ, మిగతా వారికి పని కల్పించే స్థాయికి ఎదగాలన్నారు. ఇందిరా మహిళశక్తి కింద అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. అనంతరం మొబైల్ క్యాంటీన్ వాహనాన్ని రిబ్బన్ కట్ చేసి, ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి, కోయిల్ సాగర్ చందు గౌడ్, మాజీ సర్పంచ్ వెంకటేష్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

### ఎన్నికల నిర్వహణలో

# ఆర్వోల పాత్ర కీలకం

### నారాయణ పేట కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణ పేట, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :** రానున్న స్థానిక సంస్థల గ్రామపంచాయతీ రెండవ సాధారణ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట వద్ద గల బాలికల గురుకుల కస్తూర్బా పాఠశాలలో ఆర్వోలు, ఏఆర్వోల శిక్షణ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో పారదర్శకత పాటించాలి ఎటువంటి తారతమ్యాలు చోటు చేసుకోకూడదన్నారు. కరదీపికను పూర్తిగా అధ్యయనం చేసి అనుమానాలు ఉంటే శిక్షణలోనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ పరిశీలన తిరస్కరణ ప్రక్రియలు అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వర్, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి, డీఈఓ గోవింద రాజులు, ఆర్వోలు, ఏఆర్వోలు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



దవాఖానలో వసతులను పరిశీలిస్తున్న కలెక్టర్

# నూతన దవాఖాన పరిశీలన

**మహబూబ్‌నగర్‌బ్యూరో, సెప్టెంబరు26, ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్మాణంలో ఉన్న బోధనా ఆసుపత్రి భవనాన్ని జిల్లా కలెక్టర్ విజయేందిరబోయి శుక్రవారం పరిశీలించారు. వెయ్యి పడకల బోధన దవాఖాన భవనం ప్లాన్, నిర్మాణం ప్రగతి గురించి తెలంగాణ వైద్యమౌలిక సదుపాయాలు అభివృద్ధి సంస్థ ఇంజనీరింగ్ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. తెలంగాణ వైద్య మౌలిక సదుపాయాలు అభివృద్ధి సంస్థ ఈఈ వేణుగోపాల్, ఏఈ శరత్ చంద్ర తదితరులు ఉన్నారు.

### ప్రతి ఫైల్

# జాగ్రత్త పర్చాలి

**అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్ ఆదేశం**

మహబూబ్‌నగర్, సెప్టెంబరు26, ప్రభాతవార్తః రెవెన్యూ రికార్డులను, ప్రతి ఫైల్‌నూ జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్ ఆదేశించారు. కలెక్టరేట్ ఏవోతో కలిసి శనివారం ఐడీవోసీలోని రికార్డు రూమ్ పరిశీలించారు. రికార్డు సెక్షన్ సిబ్బందితో మాట్లాడారు. అలాగే అన్ని సెక్షన్స్ కలియ తిరిగి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు.



సిబ్బందికి సూచనలు చేస్తున్న మధుసూదన్‌నాయక్

### 48గంటలు

# అప్రమత్తం



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్

- ▸▸ చేపల వేటకు వెళ్లొద్దు
- ▸▸ కలెక్టరేట్ కంట్రోల్ రూం 08542 241165
- ▸▸ విద్యుత్ శాఖ కంట్రోల్ రూం 8712472127, 8712472128
- ▸▸ వీసీ ద్వారా తహసీల్దార్లు, ఎంపీడీవోలకు కలెక్టర్ విజయేంద్ర బోయి ఆదేశం

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :** జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా అప్రమత్తంగా ఉంటూ ప్రాణ ఆస్తి, పశు నష్టం లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు.. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వి.సి. కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, వి.సి.ద్వారా ఎం.పి.డి.ఓ లు, తహశీల్దార్‌లతో వర్షాలపై కలెక్టర్ సమీక్షించారు. రానున్న 48 గంటలు భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని అప్రమత్తంగా ఉంటూ ముందస్తు చర్యలు తీసుకోవాలని, క్లౌడ్ బరస్ట్ జరిగితే అన్ని శాఖల అధికారులు పరిస్థితిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. అధిక వర్షపాతం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనాలు అనుసరించిలో లెవెల్ కాజ్‌వేల దగ్గర వర్షపు నీరు ప్రవహించి వాహన దారులు, పాదచారులు, పశువులు చిక్కుకుని వర్షపు నీటిలో కొట్టుకుపోయే సంఘటనలు జరుగకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ రాజ్, ఆర్!!బి అధికారులను కలెక్టర్ ఆదేశించారు . పట్టణ, గ్రామ ప్రాంతాలలో లోతట్టు ప్రాంతాల్లో ఉన్న నివాసితులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. ముఖ్యంగా పశువుల కాపరులు నీటి ప్రవాహం ఉన్న ప్రాంతాలకు, పొంగి ప్రవహించేకాజ్ వే ల వద్దకు వెళ్ళ కుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, మత్స్య కారులు చేపల వేటకు వెళ్ళ వద్దని, గ్రామ పంచాయతీ కార్యదర్శి లు టామ్ టామ్ ద్వారా గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. వర్షాల వలన ఎటువంటి సంఘటనలు జరిగినా ఎస్.పి., ఎస్.డి.ఆర్. ఎఫ్, అధికార యంత్రాగం కు సమాచారం అందించాలని అన్నారు. మండల స్థాయిలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేసి 24గంటలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మండల స్థాయిలో రాపిడ్ రెస్పాన్స్ టీమ్ లు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కూడా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు, కంట్రోల్ రూమ్ 08542 241165 నెంబర్ కు ఎటువంటి సంఘటనలు జరిగినా కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించాలని తెలిపారు. వర్షాలు వలన నిండిన చెరువులు గండి పడి తెగి పోయే ప్రమాదం ఉందని ఇటువంటి చెరువులను, 75 నుండి 100 శాతం నిండిన చెరువులను ఇరిగేషన్, తహశీల్దార్ లు, ఎం.పి.డి. ఓ లు పరిశీలించాలని అన్నారు. పాత, శిథిల భవనాలు లో ఉన్న వారిని, లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజలను సురక్షి త ప్రాంతాలు పంక్షన్ హాల్ లకు తరలించాలని ఆదేశించారు. మహబూబ్ నగర్, జడ్చర్ల మున్సిపాలిటీ అధికారులు అప్రమత్తంగా లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. కాజ్ వేల వద్ద వర్షపు నీరు పొంగి ప్రవహిస్తే ప్రజలు ప్రయాణించకుండా బారికే డింగ్ ఏర్పాటు చేసి తగు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆర్‌అండ్‌బి, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వర్షాల వలన విద్యుత్ స్తంభాలు వద్ద కు వెళ్లి వాటిని ముట్టు కోవద్దని, విద్యుత్ షాక్ తగిలే ప్రమాదం ఉందని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. విద్యుత్ సంబంధించి ఎటువంటి సంఘటనలు జరిగిన విద్యుత్ శాఖ ఎస్.సి. కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్లు 8712472127, 87124721 28 నెంబర్ల కు కాల్ చేసి లేదా వాట్సప్ చేసి సమాచారం అందించాలని అన్నారు. పంచాయతీలలో గ్రామ కార్యదర్శులు, గ్రామ పరిపాలన అధికారులను అప్రమత్తం చేయాలని అన్నారు. వర్షం ఎక్కువగా ఉంటేఅంగన్ వాడి లకు లోకల్ హాలిడే ప్రకటించి మూసి వేయాలని అన్నారు. వర్షాల వలన నీటి ట్యాంక్ లు శుభ్రం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ తో పాటు , రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఆర్.డి. ఓ నవీన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అయిదో రోజైన శుక్రవారం శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు రూ.1,11,11,1111 (అక్షరాల కోటి పదకొండు లక్షల పదకొండు వేల పదకొండు వందల పదకొండు రూపాయలు) లతో ధనలక్ష్మీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.
పెబ్బేరు, సెప్టెంబరు 26 ప్రభాతవార్త

### 11గంటలకు అరబిందో ఫార్మాను..

# తగులబెడతా

- ◆ అసెంబ్లీలో ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదు
- ◆ రైతులకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోను
- ◆ అధికారులకు, అరబిందోకు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అల్టిమేటం

**జడ్చర్ల, సెప్టెంబరు26, ప్రభాతార్త:** అసెంబ్లీలో ఫిర్యాదు చేసినా, పలుమార్లు హెచ్చరించినా అరబిందో ఫార్మా కంపెనీ ముద్దిరెడ్డిపల్లి చెరువులోకి కలుషిత జలాలను వదలడం ఆపడం లేదని, ఈ వ్యవహారంలో తక్షణం చర్యలు తీసుకోవడానికి కాలుష్య నియంత్రణ మండలికి ఒక్క రోజు టైమ్ ఇస్తున్నానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అల్టిమేటం ఇచ్చారు. ఈ ఒక్క రోజులో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చర్యలు తీసుకోకపోతే ఆదివారం 11 గంటలకు అరబిందో ఫార్మా వద్దకు వెళ్లి ఆ కంపెనీని తగులబెడతానని హెచ్చరించారు. ప్రస్తుతం తన కుటుంబంతో కర్నాటక యాత్రలో ఉన్న అనిరుధ్ రెడ్డి ఈ మేరకు ఒక వీడియోను శుక్రవారం మీడియాకు విడుదల చేసారు. పోలేపల్లి ఫార్మా సెజ్‌లోని అరబిందో ఫార్మా కంపెనీ ముద్దిరెడ్డిపల్లి చెరువులోకి కలుషిత జలాలను వదులుతున్న కారణంగా పంటలు పండడం లేదని, చెరువులో ఉన్న చేపలతు కూడా చనిపోతున్నాయని తాను గతంలోనే అసెంబ్లీలో ఫిర్యాదు చేసినా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు పట్టించుకోలేదని చెప్పారు. ఈ విషయంలో అధికారులకు అరబిందో ఫార్మాకు మధ్య ఏ లాలూచీ ఉందో తనకు తెలియదన్నారు. మరోసారి కలుసిత జలాలను చెరువులోకి వదిలితే సహించేది లేదని, మరోసారి అలా చేస్తే అరబిందో ఫార్మా కంపెనీని తగుల బెడతానని గతంలోనే తాను హెచ్చరించానని గుర్తు చేసారు. అయినప్పటికీ తన హెచ్చరికలను పెడచెవిన పెట్టి అరబిందో ఫార్మా కంపెనీ మళ్లీ కలుషిత జలాలను చెరువులోకి వదులుతోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. దీనికి సంబంధించిన వీడియోలు, ఫోటోలను కూడా మీడియాకు విడుదల చేసారు. కలుషిత జలాలను చెరువులోకి వదలడం వెంటనే ఆపాలని, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈ విషయంలో తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. అరబిందోపై చర్యలు తీసుకోవడానికి పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు శనివారం ఒక్కరోజు గడువు ఇస్తున్నానని అనిరుధ్‌రెడ్డి చెప్పారు. ఈ ఒక్క రోజులో చర్యలు తీసుకోకపోతే ఆదివారం ఉదయం 11 గంటలకు తాను అరబిందో ఫార్మా వద్దకు వెళ్లి దాన్ని తగలబెడతానని హెచ్చరించారు. రైతులు నష్టపోతున్నా చూస్తూ ఊరుకొనే ఓపిక తనకు లేదన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు అరబిందోపై చర్యలు తీసుకుంటారో, లేక దాన్ని తగలబెట్టకతప్పని పరిస్థితి తీసుకొస్తారో వాళ్ల ఇష్టమని పేర్కొన్నారు.



ఫార్మా కంపెనీ నుంచి చెరువులోకి విడుదలవుతున్న కలుషిత నీరు



# వీరనారి చాకలి ఐలమ్మ

◆ ఆమె జీవితం స్ఫూర్తిదాయం.. ◆ కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు26, ప్రభాతవార్త :** సమాజంలో అన్యాయం, అణచివేతలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన వీర నారి చాకలి ఐలమ్మ స్ఫూర్తిదాయకమని, ఆమె జీవితం నేటి తరాలకు మార్గదర్శకం అని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా శుక్రవారం మహబూబ్‌నగర్‌జిల్లా కేంద్రంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి వివిధ బి.సిసంఘాల ప్రతినిధులతో కలిసి పూలమాలలు వేసి కలెక్టర్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ సామాజిక సమానత్వం కోసం, అణచివేతకు వ్యతిరేకంగా తన జీవితాన్ని త్యాగం చేసారని అన్నారు. ఐలమ్మ పోరాటం కేవలం ఒకవర్గానికే కాకుండా మొత్తం సమాజానికి స్ఫూర్తిదాయకమని, నేటి యువత ఐలమ్మ ధైర్యసాహసాలను ఆదర్శంగా తీసుకొని సమాజంలో న్యాయం, సమానత్వం నెలకొల్ప దానికి కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమం లోవెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారిణి ఇందిర, జిల్లా అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం లోజిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఎన్.ఐ.సి సమావేశ మందిరంలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పూల మాల వేసి ఘనం గా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె .జనార్ధన్, ఇంచార్జి డి. ఎం. హెచ్ .ఓ పద్మజ, కలెక్టరేట్ ఏ. ఓ. సువర్ణ రాజ్, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.



ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్




కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

### రిటర్నింగ్ అధికారుల పాత్ర

# అత్యంత కీలకం : కలెక్టర్

**వనపర్తి, సెప్టెంబరు 26 ప్రభాతవార్త:** ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రానున్న స్థానిక సంస్థల (గ్రామపంచాయతీ) 2025 రెండవ ఆర్డినరీ ఎన్నికల నేపథ్యంలో ఆర్వోలు, ఏఆర్ఓలకు స్టేజ్1, స్టేజ్2 ఎన్నికల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటుగా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని, కాబట్టి ఆర్వోలు అత్యంత జాగ్రత్తగా తమ ఎన్నికల విధులను నిర్వహించవలసి ఉంటుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన కరదీపికలో ప్రతి ఒక్క పేజీని తప్పకుండా చదవి, అర్థం చేసుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం హ్యాండ్ బుక్‌లో నిర్దేశించిన సూచనల మేరకే విధులను జాగ్రత్తగా నిర్వహించాలని తెలియజేశారు. ఎన్నికల ప్రక్రియలో నామినేషన్లు, నామినేషన్లను అనుమతించడం, తిరస్కరించడం, స్క్రూట్నీ ప్రక్రియలు చాలా ముఖ్యమైనవని వివరించిన కలెక్టర్, ఇందులో ఆర్వోలు ఎంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఆర్వోలు ఎన్నికల నిర్వహణ ప్రక్రియలు ఇలాంటి తారతమ్యాలు లేకుండా, అత్యంత పారదర్శకత పాటించాలన్నారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి రఘునాథ్, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో రామ మహేశ్వర్, టివోటి శ్రీనివాసులు, ఆర్వోలు, ఏఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- నిరంతర వర్షాల నేపథ్యంలో అధికారులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు,
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 26 ప్రభాత వార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలో రానున్న రోజుల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ విభాగం హెచ్చరికల నేపథ్యంలో, అన్ని శాఖల అప్రమత్తంగా ఉండాలని, నిరంతరం కురుస్తున్న వర్షాల కారణంగా రాబోయే రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పరిధిలో వర్షపాతం కారణంగా ఏర్పడే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అన్ని అధికారులకూ అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి ప్రమాదాలు కూడా సంభవించకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

అత్యంత జాగ్రత్తగా పర్యవేక్షించాల్సి న ప్రాంతాల్లో ట్రాఫిక్ అంతరాయాలు, చెరువులు, ట్యాంకులు, శిథిలమైన ఇళ్ళు వంటి చోట్లని గుర్తిస్తూ, వీటిలో ప్రజలకు ఏవైనా సమస్యలు ఎదురు చేయకుండా అధికారులు మానిటరింగ్ చేయాల్సిందిగా తెలిపారు. నది ప్రవాహ ప్రాంతాల్లో చేపల వేటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నదులు, చెరువులు ప్రవహించే ప్రాంతాలలో ప్రజల రాకపోకలపై ప్రత్యేకదృష్టి సారించాలని సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. వేలాడుతున్న విద్యుత్ వైర్లను వెంటనే తొలగించి, ప్రాణనష్టం జరగకుండా చూడాలని ఆదేశించారు. అవసరమైన పక్షంలో, లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించి, పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితులలో కూడా తక్షణమే స్పందించడానికి ప్రధాన కార్యాలయంలో అధికారులు ఎప్పుడూ అందుబాటులో ఉండాల్సి న అవసరం ఉన్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా అధికారులందరూ సమన్వయంతో ప్రజల రక్షణ కోసం అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, సమన్వయంతో పని చేస్తూ, ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.



కౌకుంట్ల, ఇస్రంపల్లి మధ్య వాగు ఉధృతంగా ప్రవహిస్తున్న దృశ్యం

### జల దిగ్బంధంలో ఇస్రంపల్లి

# కౌకుంట్ల రహదారి

**దేవరకద్ర, సెప్టెంబరు 26 ప్రభాతవార్త:** రెండు రోజుల నుండి విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. తెల్లవారు జాము నుంచి ఎడతెరిపి లేకుండా కౌకుంట్ల దేవరకద్ర మండలాలలో కురుస్తున్న వర్షాలకు ప్రధాన రహదారులన్నీ జలమయం అయ్యాయి. వాగులు వంకలు, పొంగిపొర్లుతున్నాయి. పంట పొలాలు నీట మునిగాయి. ఈ సందర్భంగా కౌకుంట్ల ఇస్రంపల్లి గ్రామాల మధ్య గల వాగులో భారీ వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కౌకుంట్ల మండల ఎంపీడీవో శివప్రసాద్, తాహసిల్దార్ సుందర్ రాజ్, పంచాయతీ కార్యదర్శి బుచ్చన్న హెచ్చరించారు.

## నకిలీ సందేశాలకు ఎవరూ స్పందించవద్దు

**వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి క్రైమ్, సెప్టెంబరు 26 ప్రభాతవార్త:** కొందరు సైబర్ నేరగాళ్లు నకిలీ సందేశాలను పంపిస్తున్నారని, వాటికి ఎవరు స్పందించవద్దని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలియజేశారు. సైబర్ నేరగాళ్లపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. +84 329196048 అనే నెంబర్ నుంచి పలువురు తహసీల్దార్లకు కలెక్టర్ ఫోటోతో నకిలీ సందేశాలు వెళ్లిన నేపథ్యంలో ఈ ప్రకటన చేసినట్లు తెలిపారు.

## ప్రధాని నరేంద్ర మోడీకి అరుణమ్మకు కృతజ్ఞతలు

**బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రవీణ్ కుమార్ రెడ్డి**

**ధన్వాడ, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :** బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రం విడుదల చేసిన వెనుకబడిన జిల్లాల జాబితాలో వ్యవసాయ రంగం పరంగా నారాయ ణపేట జిల్లా ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాబోయే అరేళ్లవరకు వ్యవసాయ పనిము ట్లకు, యంత్రాలకు భారీగా నిధులు రానున్నాయని వాటిని జిల్లా రైతులు సద్వినియోగం చేసుకోవా లని కోరారు. ఇదంతా ఎంపీ అరుణమ్మ కృషి వల్లే సాధ్యమైందంటున్న జిల్లా ప్రజలు తమ ప్రాంతం జిల్లా అభివృద్ధికి కృషి చేసిన ఎంపీ అరుణమ్మకు, కేంద్రం ప్రభుత్వం పెద్దలకు రుణపడి ఉంటామని ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు గురుకుల విద్యార్థిని


కె.హేమావతి

**జడ్చర్ల, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :** రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ కబడ్డీ పోటీలకు జడ్చర్లలోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల విద్యార్థిని ఎంపికైనట్లు ఆ గురుకుల ప్రిన్సిపల్ శ్యామల శుక్రవారం తెలిపారు. ఈ నెల 14వ తేదీన మహబూబ్‌నగర్ ఇండోర్ స్టేడియం మైదానంలో నిర్వహించిన సబ్ జూనియర్ కబడ్డీ సెలెక్షన్స్‌లో గురుకులం 10వ తరగతి విద్యార్థిని కె.హేమావతి పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది. ఈ నెల 26 నుంచి 28 వరకు నిజామాబాద్ జిల్లా ముప్కాల్ లో జరిగే సబ్ జూనియర్స్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో ఆడుతోందని ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు చాలా అవసరమని క్రీడలలో రాణించిన వారు అన్ని రంగాలలో రాణిస్తారన్నారు. ఎంపికైన విద్యార్థినినీ జిల్లా కబడ్డీ సంఘం అధ్యక్షుడు, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.శాంతికుమార్, మహబూబ్ నగర్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కురుమూర్తి, నాగర్ కర్నూలు జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదయ్య గౌడ్, ఎంజేపీటీబీసీ ప్రిన్సిపల్ శ్యామల, పీఈటీ అర్షియా మేడం, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## కబడ్డీ పోటీల్లో నాగర్‌కర్నూల్ జిల్లా విద్యార్థుల ప్రతిభ

**ఉప్పునుంతల, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నమెంట్ పోటీలో రెండో శుక్రవారం జరిగిన కబడ్డీ పోటీలో బాలికల విభాగం రెండు జిల్లాలు, బాలుర విభాగంలో రెండు జిల్లాలపై విజయం సాధించారు. బాలుర విభాగం మెదక్ జిల్లాపై నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ జట్టు విజయం సాధించింది. నిజామాబాద్ జిల్లా ముస్కాల్ ఇండోర్ స్టేడియంలో ప్రారంభమైన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో నాగర్ కర్నూల్ జిల్లా పట్టు సాధించింది. మెదక్ జిల్లాపై నాగర్ కర్నూల్ జట్టు దాదాపు 30 పనుల తేడాతో ఘన విజయం సాధించినట్లు కబడ్డీ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్ తెలిపారు. మొదటిరోజు గురువారం రాత్రి జరిగిన కబడ్డీ పోటీలో పెద్దపల్లి జిల్లాపై నాగర్ కర్నూల్ జిల్లా పట్టు సాధించగా, శుక్రవారం ఉదయం జరిగిన పోటీల్లో మెదక్ జిల్లాపై నాగర్ కర్నూల్ జిల్లా విజయం సాధించినట్లు పిడి రమేష్ వివరించారు. బాలికల విభాగం జగిత్యాల జిల్లా పై కబడ్డీ ఛాంపియన్ పోటీలో గెలుపొంది నట్లు నాగర్ కర్నూల్ కబడ్డీ జట్టు వెంట అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్ తో పాటు భారతి, సమ్మదు ఉన్నారు.

## 29న జిల్లా స్థాయి భజన పోటీలు

**చిన్న చింతకుంట, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :** మండలంలోని కురుమూర్తి గ్రామంలో శ్రీ వీరాంజనేయ భజన మండలి ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమవారం ఉమ్మడి జిల్లా స్థాయి భజన పోటీలను నిర్వహిస్తున్నట్లు ఉత్సవ నిర్వాహకులు తెలిపారు. ఈ భజన పోటీలో ప్రతి భజన బృందం పది నుంచి 15 మంది సభ్యులు ఉండాలి. భజన బృందం వారే వాయిద్య సహకారాన్ని స్వంతంగా తీసుకురావాలి.అంకితం ఉన్న కీర్తనలు మాత్రమే ఆలపించాలి. ప్రతి భజనపరుడు ఆధార్ కార్డు తప్పనిసరి, ఒకే గ్రామానికి చెందిన భజనపరులు ఉండాలి. సాంప్రదాయ వస్త్రధారణ తప్పనిసరి. ఒకే గ్రామానికి చెందిన భజనపరులు ఉండాలి. పోటీలలో తుది నిర్ణయం న్యాయ నిర్ణయితలదే.భోజన సౌకర్యం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈనెల 28వ తేదీ సాయంత్రం5గంటల లోపు భజన బృందాల పేర్లు నమోదు చేసుకోవాలని వారు సూచించారు.

## మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్సై, దివ్య రెడ్డి**

**పెబ్బేరు, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణంలో శ్రీశ్రీ శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల భాగంగా భవాని సేన యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఐదవ రోజు మహాలక్ష్మి దేవి అలం కారం సందర్భంగా విద్యార్థులకు మాదకద్రవ్యాల పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెబ్బేరు ఎస్సై దివ్య రెడ్డి పాల్గొని వారికి సూచనలు చేశారు. యువ త కీలక పాత్ర పోషించాలని వారు పాల్గొని మాట్లాడారు. గంజాయి వంటి మత్తు పదార్థాలకు యు వత, విద్యార్థులు అలవాటు పడొద్దని, దీంతో జీవితాలు చీకటిమయం కావడంతో పాటు కుటుంబా లు చిన్నాభిన్నం అవుతాయని తెలిపారు. క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తూ లక్ష్యాలను ఏర్పరచుకుని, వాటి సాధనకు కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కర్రే స్వామి, ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, దుర్గాప్రసాద్, శ్రీకాంత్, భవాని సేన యూత్ నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల కారణంగా అప్రమత్తంగా ఉండాలి

**భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్‌కుమార్ రెడ్డి**

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంతో పాటు నారాయణ పేట జిల్లా వ్యాప్తంగా ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలు ఇళ్ల నుండి బయటకు రావొద్దు, విద్యుత్ స్తంభాలను, కరెంట్ తీగలను, ట్రాన్స్ ఫార్మర్లను తాకవద్దు, రోడ్డుపై వెళ్లేటప్పుడు మ్యాన్ హోల్స్, డ్రైనేజీని గమనించి వెళ్లాలని ఉదృతంగా ప్రవహించే చెరువులు వాగుల వద్దకు వెళ్ళవద్దని కూలిపోయే స్థితిలో ఉన్న పాత గోడలను తాకకుండా, పాత ఇళ్లల్లో ఉండకుండా జాగ్రత్తలు పాటించాలి. వర్షం కురుస్తున్నప్పుడు చెట్ల కింద నిలబడటం, కూర్చోవడం చేయవద్దు, వర్షంలో పిల్లలను ఆడుకునేందుకు పంపించొద్దు అప్రమత్తంగా ఉండాలన్నారు.

## బీసీ రిజర్వేషన్లకు అడ్డు తగిలితే భౌతిక దాడులు తప్పవు

**బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్**

**పెబ్బేరు, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :** స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం జీవో తీసుకొచ్చిన నేపథ్యంలో బీసీ వ్యతిరేకులు అడ్డు తగిలితే భౌతిక దాడులు తప్పవు ఖబర్దార్ అని బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్ హెచ్చరికలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ దామాషా ప్రకారం రిజర్వేషన్లు అనుభవిస్తున్నప్పుడు బీసీలకు మాత్రమే అవి అందని ద్రాక్షగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్‌కు కొందరు వ్యతిరేకులు హైకోర్టుకు వెళ్లడం సిగ్గుచేటని, ఇది తమ హక్కు అని,నోటికాడ ముద్ద లాక్కునే ప్రయత్నం చేస్తే తీవ్రంగా ప్రతి ఘటిస్తామని హెచ్చరించారు.

## గుర్రం గడ్డ ఆలయంలోకి నీళ్ళు

**గద్వాల టౌన్ సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** ఎడతెరుపు లేని భారీ వర్షాలకు గుర్రం గడ్డ జమ్ములమ్మ ఆలయంలోకి నీరు చేరింది. కృష్ణనది మధ్యలో వున్న గుర్రం గడ్డ గ్రామంలో వెలిసిన జమ్ములమ్మ అమ్మవారి పుట్టినిల్లుగా పిలువబడే అమ్మవారి ఆలయంలోకి నీళ్ళు చేరాయి. రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు జూరాల ప్రాజెక్టు వరద పోటెత్తింది. దీంతో డ్యాం గేట్లు దాదాపు 45 గేట్లను తెరిచి నీళ్లను వదలడంతో నది ప్రవాహం విపరీతంగా పెరిగి గుర్రం గడ్డ దీవి పై వరకు నీరు చేరింది. ఆలయం గర్భ గుడి వరకు నీరు తాకడంతో గ్రామస్తులు భయభ్రాంతులకు గురవుతున్నారు. నది పరివాహక ప్రాంత ప్రజలను సురక్షితంగా వేయించేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుంది. వరద సహాయ చర్యలు చేపట్టినప్పటికీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## సంగంబండ రిజర్వాయర్‌కు భారీ వరద

**రెండు గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల**

**మక్తల్, టౌన్, సెప్టెంబరు 26 ప్రభాతవార్త:** సంగంబండ రిజర్వాయర్‌కు వరద పోటెత్తడంతో ప్రాజెక్టు అధికారులు శుక్రవారం రెండు గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. గురువారం అర్ధరాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పెద్దవాగుకు పెద్ద ఎత్తున వరద వచ్చి చేరుతుంది. రిజర్వాయర్‌కు ఎగువ భాగాన కర్ణాటకలోనూ పెద్ద ఎత్తున వర్షాలు కురుస్తుండడంతో ఇడ్లూరు పెద్ద వాగు నుండి రిజర్వాయర్‌లోకి పెద్ద ఎత్తున వరద నీరు వచ్చి చేరడంతో రెండు గేట్లను ఎత్తి దిగువకు ప్రాజెక్టు అధికారులు నీటిని విడుదల చేశారు. రిజర్వాయర్ ఎగువ ప్రాంతం కర్ణాటకలో భారీ వర్షాలు కురుస్తుండటంతో పెద్ద వాగుకు వరద పోటెత్తింది. దీంతో రిజర్వాయర్‌లోకి 1000 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండడంతో 1000 క్యూసెక్కుల వరద నీటిని వదులుతున్నట్లు ప్రాజెక్టు డీఈఈ సురేష్, ఏఈ రాహుల్ తెలిపారు. ప్రస్తుతం 2.63 టీఎంసీల నీరు రిజర్వాయర్‌లో ఉన్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. వరద మరింత పెరిగితే మరిన్ని గేట్లు ఎత్తే అవకాశం ఉందని వారు తెలిపారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ130 జయంతి వేడుకలు


చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే


విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి


నివాళ్ళు అర్పిస్తున్న కలెక్టర్ సంతోష్


చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో కలెక్టర్


ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :** తెలంగాణ ఉద్యమకారిణి వీరవనితతొలి భూ పోరాటానికి నాంది పలికిన ధైర్యశాలి చాకలి ఐలమ్మ అని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో అన్నారు. ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె వీరత్వాన్ని ఆయన మననం చేసుకున్నారు. ఈసందర్భంగా ఆయన వనపర్తి పట్టణం బస్టాండ్ వద్ద గల ఐలమ్మ విగ్రహానికిపూలమాలలువేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లాకలెక్టర్ కార్యాలయంలో నిర్వ హించిన కార్యక్రమంలో పాల్గొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అగ్రకులాల స్త్రీలు, దొరసానులు తమను కూడా దొరా అని పిలుపించుకొనే సంస్కృతికి చరమగీతం పాడిన వారిలో ఐలమ్మ ప్రథమురాలు అనీ, ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా ఆమె నిలిచిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, బిర్రిశ్రీనివాస్, లక్కాకులసతీష్, మాజీ కౌన్సిలర్లు వెంకటేష్, చీర్ల సత్యం, బ్రహ్మంచారి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కృష్ణ, శ్రీహరి, రాజు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**గద్వాల టౌన్ సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చాకలిఐలమ్మ జయంతి సందర్భంగా గద్వాల నియోజక వర్గం, ధరూర్ మండల కేంద్రంలో ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ చేశారు. ఈకార్యక్రమానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్‌రెడ్డి ముఖ్యాదితిగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. తెలంగాణ మహిళల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తామని, ఆమె అడుగుజాడల్లో అందరూ నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ శ్రీధర్ గౌడ్, మాజీ వైస్ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆంజనేయులు, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, డి.ఆర్ విజయ్, డి.వై రామన్న, జిల్లా రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

**ధైర్య సాహసాలు, బహుజనుల ఆత్మ గౌరవానికి ప్రతీక చాకలి ఐలమ్మ : కలెక్టర్ సంతోష్**

**గద్వాలటౌన్ సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో చాకలి ఐలమ్మ విశిష్టమైన పాత్ర పోషించిందని, మహిళా చైతన్యం, ధైర్యసాహసాలు, బహుజన ఆత్మగౌరవానికి శాశ్వత ప్రతీకగా నిలిచారని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. శుక్రవారం ఐ.డి.ఓ.సి. ఆవరణలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన వీరనారి, పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా,ఆమె చిత్రపటానికి పూలమాలలు సమర్పించి గౌరవ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ కేవలం ఒకమహిళగా మాత్రమే కాకుండా,సమాజంలో అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతినిధిగా నిలిచారని తెలిపారు. భూస్వాముల అన్యాయాలు, దోపిడీలకు వ్యతిరేకంగా తన ధైర్యాన్ని ఆయుధంగా మార్చుకొని, తెలంగాణ ప్రజల హక్కుల కోసం నిరంతర పోరాటం చేసిన శ్రమజీవి యోధురాలని పేర్కొన్నారు. ఆమె వ్యక్తిగత జీవితంలో ఎదురైన కష్టాలు, అణచివేతలు, అవమానాలను ఎదుర్కొంటూ వెనక్కి తగ్గకుండా, తన ధైర్యసాహసంతోనే సమాజానికి కొత్త మార్గం చూపారని తెలిపారు. నేటి యువత,ముఖ్యంగా మహిళలు, చాకలి ఐలమ్మ జీవితం నుంచి ప్రేరణ పొందుతూ,ధైర్యం, పట్టుదల, త్యాగస్ఫూర్తిని తమ జీవితాల్లో ఆచరణలో పెట్టుకోవాలని, సవాళ్లు వచ్చినప్పుడు వెనుకాడకుండా ధైర్యంగా ముందుకు సాగాలని అన్నారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, డీపీఓ నాగేంద్రం,ఏ.ఓ. భూపాల్ రెడ్డి, బిసి సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా, జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**ఉప్పునుంతల, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :** భూమికోసం, భుక్తి కోసం, వ్యక్తి షార్ట్ ఇది విముక్తి కోసం భూ రైతాంగ సాయుధ పోరాటం కోసం నడుం బిగించిన వీరవనిత చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన ఉప్పునుంతల రజక సంఘం ఆధ్వర్యంలో అచ్చంపేట ఉప్పునుంతల ప్రధాన రహదారిలోని ప్రభుత్వ ఆసుపత్రి ముందు ఉన్న ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో రజక సంఘం మండల నాయకులు చెంగల్వ కృష్ణ, మొగిలి జంగయ్య, మొగిలి తిరుపతయ్య, మాచర్ల సాయిబాబు, శ్రీను, జంగయ్య, విజయ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మేడమోని భాస్కర్, సింగల్ విండో డైరెక్టర్ ఆలూరి శ్రీనివాసులు, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

**నవాబుపేట, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :** ఎంపీపీ కార్యాలయంలో ఎంపీడీవో జయరాం నాయక్ మరియు మండల అధికారుల సమక్షంలో చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె చేసిన సమాజ సేవను ధైర్య సాహసాలను వెట్టి చాకిరి నుండి విముక్తిని భూస్వాముల గుండెల్లో గడగడలాడించిన వీరవనిత సాకలి ఐలమ్మ అని ఆమెను ఆదర్శంగా తీసుకొని సమాజంలో మహిళలు నడుచుకోవాలని ఆమె జయంతిని అట్టహాసంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులతో పాటు మండల ఎంపీపీ కార్యాలయంసిబ్బంది, మండల అధికారులు పాల్గొన్నారు.

**పెబ్బేరు, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :** పెబ్బేర్ పట్టణంలో బస్టాండ్ ఎదురుగా ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహంనికి శుక్రవారం జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నేటి తరానికి చాకలి ఐలమ్మ జీవితం ఒక మార్గదర్శకమని వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం పెబ్బేరు మున్సిపాలిటీలోని రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి, ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నేటి తరానికి ఆమె ఒక మార్గదర్శకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బుర్రమోని రాములు యాదవ్, రజక సంఘం సభ్యులు నరసింహ, సూరన్న,జయన్న,పారిజాతం,దస్తగిరి, బాలయ్య, శ్రీకాంత్,రాజు,తుపాన్ యూనియన్అధ్యక్షులు ఉషన్న,డ్రైవర్అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

**ధన్వాడ, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ధన్వాడలో వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈవేడుకలు వివిధ రాజకీయ పార్టీలు నాయకులు పాల్గొని చాకలి ఐలమ్మకు పూలమాలతో నివాళులర్పించారు. రజక సంఘం ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద ఐలమ్మ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రతినిధులు వివిధ కుల సంఘాల పెద్దలు,రాజకీయ నాయకులు యువజన సంఘం నాయకులు జిల్లాఅధ్యక్షులు కె.చంద్రశేఖర్ కార్యదర్శి పటేల్ నరసింహులు, అధ్యక్షులు గంజిబట్టల బాలయ్య, ధన్వాడ మాజీ ఎంపీటీసీలు సుంకు ఉమేష్ కుమార్, జెట్రం గోవర్ధన్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు చీరాల సుధాకర్ రెడ్డి, రెహమాన్ ఖాన్ నీరటి రామచంద్రయ్య, జట్రం లక్ష్మయ్య గౌడ్, ఆనంద్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు సత్య నారాయణ గౌడ్, వడ్ల శాంతి మల్లేష్ గౌడ్, రజక సంఘం నాయకులు కొండప్ప, బాలప్ప, పెద్ద నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

**అమరచింత సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు శుక్రవారం అమరచింత మండల కేంద్రంలోని రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వీరవనిత చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రజక సంక్షేమ సంఘం జిల్లాకౌన్సిల్ మెంబర్ వీరేష్,రజక సంక్షేమ సంఘం అధ్యక్షులు డ్రైవర్ శ్రీనివాసులు, మాట్లాడుతూ, తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో భూమిలేని పేదలకు భూమి ఇవ్వాలని రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడి పేదలకు న్యాయం చేసిన మహోన్నత వ్యక్తి చాకలి ఐలమ్మ అన్నారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తితో సమాజానికి సేవలందించాలని వారు కోరారు. కోరి శ్రీనివాసులు,చాకలిసాయి కుమార్,సత్తేందర్,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

**ఆత్మకూర్ సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శశిధర్ ఆత్మకూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా తదితరులు మాట్లాడుతూ నిరుపేదలకోసం దురలకు ఎదురొడ్డి పోరాటం నిర్వహించిన చాకలి ఐలమ్మ స్ఫూర్తితో నేటి మహిళాలోకం హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు తులసిరాజు యాదవ్, పరమేష్, శ్రీనివాసులు, దామోదర్, వెంకటన్న తదితరులతో పాటుగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

**నర్వ, సెప్టెంబరు 26 ప్రభాతవార్త:** వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు నర్వ మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రజకసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాబుతో పాటు పలువురు మండల రజక సంఘం నాయకులు పాల్గొని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో రజక సంఘం జిల్లా సలహాదారులు జగన్నాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు బొజ్జన్న, మండల అధ్యక్షుడు రవి, మండల ప్రధాన కార్యదర్శి బోలుబండ శివకుమార్, మండల సలహాదారులు అంజిలంకాల,కోశాధికారినరేష్, మండల నాయకులు వెంకటేష్, రమేష్, యస్ అనిల్, జలంధర్, ప్రభు, భరత్, బాలు, ఆయా పార్టీల నాయకులు రవీందర్‌రెడ్డి,శరణప్ప,డి.శంకర్, అజిత్‌రెడ్డి, ఆంజనేయులు,సద్దలి ఆంజనేయులు రెడ్డి, గడ్డం నర్సింలు, నర్వ గ్రామ అధ్యక్షులు లక్ష్మణ్, ఎర్రబుచ్చన్న,వెంకట్ రాములు,కోట్లశేఖర్, వెంకటన్న,చిన్నహనుమంతు,నర్సింలు,అనుకొండ నర్సింలు,ఎర్రరాములు,ఎల్లప్ప, బుడ్డ శీను, కోట్ల శ్రీను, అనుగొండా బుచ్చన్న, బుడ్డన్న, ఆంజనేయులు, గోపాల్ సురేష్, డ్రైవర్ బాలప్ప, నాగరాజు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

**నారాయణ పేట, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :** పేట జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్‌లో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వర్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేందర్ గౌడ్, కలెక్టరేట్ ఏవో జయసుధ, డీపీఆర్ఓ ఎం.ఏ. రషీద్, సీపీఓ యోగానంద్, జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ సిబ్బంది వసతి గృహ వార్డెన్లు కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు. అలాగే రజక సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, కార్యదర్శి సాయిబన్న, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కడం పల్లి రఘు, సాయిలు, సభ్యులు చంద్రశేఖర్, శేషు, అశోక్, రాజు తదితరులు హాజరయ్యారు.

**గద్వాల టౌన్ సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** తెలంగాణ చరిత్రలో అణగారిన వర్గాల ఆత్మగౌరవం, ధైర్యం, పోరాటానికి ప్రతీకగా నిలిచిన విప్లవనారి చాకలి ఐలమ్మ అని బిఆర్ యస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జ్ బాసు హనుమంతు నాయుడు అన్నారు. శుక్రవారం ధరూర్ మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణకు హాజరైన బాసు హనుమంతు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి వెనుకబడిన తరగతుల్లో సామాజిక చైతన్యం రగిలించిన వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. అదేవిధంగా మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్.కేశవ్ మాజీ జడ్పీటీసీ పద్మ వెంకటేశ్వర రెడ్డిలు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాట పటిమను యావత్ తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరువలేరన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిజాం నిరంకుశ పాలనను దహించివే సిందన్నారు. నాలుగు వేలమంది అమరుల త్యాగాలతో తెలంగాణ చరిత్ర తిరగరాసిందని,10లక్షల ఎకరాల భూ పంపిణీకి ఆమె పోరాటమే నాంది పలికిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు జి.రాఘవేంద్ర రెడ్డి, బీచుపల్లి,రాజా రెడ్డి,వెంకటేష్ నాయుడు,శ్రీరాములు,అబ్రహం, డి.శేఖర్ నాయుడు, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**గద్వాలటౌన్ సెప్టెంబర్26, ప్రభాతవార్త:** చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు జిల్లా పోలీసు కార్యా లయములో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లాఎస్పీ టి.శ్రీనివాసరావు ఆమె చిత్రపటానికి పూలమాలలువేసి,నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. నిరంకుశ రజాకార్లకు వ్యతిరేఖంగా మొక్కవోని ధైర్యంతో ఐలమ్మ ఎదిరించిన తీరు అందరికీ ఆదర్శమని ఐలమ్మ పోరాటాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ శ్రీ కె. శంకర్ , సాయుధ దళ డి. ఎస్పీ నరేందర్ రావు, కార్యాలయ ఏ. ఓ సతీష్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, ఆర్. ఐ వెంకటేష్, అన్ని పోలీస్ స్టేషన్ ల మహిళ అధికారులు, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**బిజినేపల్లి, సెప్టెంబరు 26 ప్రభాతవార్త:** బహుజన చైతన్యానికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ పోరాటం మరువలేనిదని బహుజన రాష్ట్ర సంఘం నాయకులు మంగి విజయ్ అన్నారు. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రైతులు ఎదుర్కొన్న దొరల దౌర్జన్యాన్ని, బహుజనులు ఎదుర్కొన్న వివక్షను, మహిళలు ఎదుర్కొన్న అన్యాయాలను ప్రతిఘటించిన చైతన్యజ్యోతి చాకలి ఐలమ్మ అన్నారు. ఆ స్ఫూర్తి నేడు కూడా సామాజిక న్యాయం కోసం, భూహక్కుల కోసం, సమాన హక్కుల కోసం పోరాడే వారికి ప్రేరణనిస్తుంది గుర్తు చేశారు. కార్యక్రమాల్లో రైతు సమితి మాజీ అధ్యక్షుడు నెల్లికంటి మహేష్ రెడ్డి , రాజేందర్ గౌడ్, చీర్ణం బాలస్వామి ,శ్రీనివాసులు, బాలనాగయ్య, మహేష్, భూపాల్, రేమద్దుల రమేష్, రాములు, శంకర్, కాజా తదితరులు పాల్గొన్నారు.

**చిన్నచింత కుంట, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :** వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని తహసిల్దార్ ఎల్లన్న అన్నారు. శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. నేటి యువతకు చాకలి ఐలమ్మ పోరాట పటిమ రావాలని ఆమె స్ఫూర్తి పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ క్రాంతి కుమార్ గౌడ్, ఆర్ఐలు తిరుపతయ్య, అమీర్, జూనియర్ అసిస్టెంట్ లు తదితరులు ఉన్నారు.

**నాగర్‌కర్నూల్‌ప్రతినిధి, సెప్టెంబర్26 ప్రభాతవార్త:** వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ జ్యోతి ప్రజ్వలన చేసి,చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జమీందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా నిలబడి పేద రైతుల కోసం పోరాడిన ఆమె నిజమైన ప్రజాయోధురాలు. పోరాటస్ఫూర్తి ఈతరం ప్రజలకు,ముఖ్యంగా యువతకు ఆదర్శప్రాయంగా నిలవాలి. ఇది భవిష్యత్ తరాలకు ఉద్యమచరిత్రను పరిచయంచేసి, న్యాయం కోసం నిలబ డే ధైర్యాన్ని కలిగిస్తుంది అని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. అమరేందర్,స్పెషల్ డిప్యూటీకలెక్టర్ ఇంచార్జ్ జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి యాదగిరి, డీఈఓ రమేష్ కుమార్,డీవైఎస్ఓ సీతారాంనాయక్,మిషన్ భగీరథ, ఈఈ సుధాకర్‌సింగ్,అధికారులు,వెనుక బడినతరగతులసంక్షేమశాఖ సిబ్బంది,కులసం ఘాలనాయకులు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.


నంది వడ్డేమాన్‌లో ఐలమ్మ జయంతి వేడుక


జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం


బిజినేపల్లిలో ఐలమ్మ జయంతి వేడుకలు



నివాళ్ళు అర్పిస్తున్న ఎస్పీ, కార్యాలయ సిబ్బంది


చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం


నివాళులర్పిస్తున్న రెవెన్యూ అధికారులు


చాకలి ఐలమ్మ జయంతి నిర్వహిస్తున్న దృశ్యం


రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో


ఉప్పునుంతలలో నివాళులర్పిస్తున్న దృశ్యం


నివాళులర్పిస్తున్న రజక సంఘం నాయకులు



గద్వాల మున్సిపల్ కార్యాలయంలో


నివాళ్ళు అర్పిస్తున్న బిఆర్ యస్ నాయకులు


డీటీ రాఘవేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

## వైభవోపేతంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

### ధనలక్ష్మి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం



**కల్వకుర్తి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో కన్నుల పండువగా 37వ దేవి శరన్నవరాత్రోత్స వాలు కొనసాగుతున్నాయి. 5వ రోజు వాసవీమాత ధనలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం సుప్రభాత సేవ, అభిషేకాలు, దంపతలచే సామూహిక కుంకుమార్చన, వేదపారాయణం, విష్ణు సహస్రనామ పారాయణం, సాంస్కృతిక కార్యక్రమలు, సుధాకర్ రావు ధ్యానం వల్ల ఉపయోగం గురించి అవగాహన కల్పించారు. డిప్యూటీ తహశీల్దార్ రాఘవేంద్రర్ రెడ్డి ధనలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయం చైర్మన్, ఉత్స వ కమిటీ సభ్యులురాఘవేందర్‌రెడ్డిని శాలువా కప్పి ఘనంగా సన్మానించి మెమెంటోను బహుకరించారు. ఆనంతరం భక్తులకు నైవేద్యం సమర్పించడం, పెద్ద మంగళహారతి తదనంతరం భక్తులకు అన్న ప్రసాదం వితరణ కార్యక్రమాలు నిర్వహించినట్లు దేవాలయం చైర్మన్ పొందర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్స వ కమిటీ అధ్యక్షుడు గందెరవిలు తెలిపారు. కార్యక్రమం ఉంటుందని దేవాలయం చైర్మన్ పొందర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్స వ కమిటీ అధ్యక్షుడు గందె రవి, కమిటీ సభ్యులు ప్రధాన కార్యదర్శి లు గుండ్ల రేవంత్, డి.నితిన్, కోశాధికారిలు పి.గిరిబాబు, సంబ తరుణ్, ఆర్యవైశ్య మహాసభ సంఘం మండల పట్టణ అధ్యక్షులు, ఆర్యవైశ్య అనుబంధ సంఘాల నాయకులు, సభ్యులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృప ఆశీస్సులు పొందారు.



**వెల్దండ, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని బుధ వార్‌పేట ఆంజనేయస్వామి దేవాలయం లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్స వాలలో భాగంగా 5వ రోజు ధనలక్ష్మి దేవి అలంకరణలో అమ్మవారు ప్రత్యేక అలం కరణలతో దర్శనమిచ్చారు. జూలూరి బాలస్వామి మాణిక్యమ్మ,జూలూరి సైదులు మానస,జూలూరు కిషోర్, వైష్ణవి దంపతులు పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన దంపతులను నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అధ్యక్షులు బచ్చురామకృష్ణ ఆధ్వర్యంలో శాలువాలు కప్పిసన్మానించారు. కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు,మిర్యాల రాజయ్య, ఉత్స వ కమిటీ అధ్యక్షులు బికుమాండ్ల శ్రీనివాస్, టూర్ కమిటీ పూరి వజ్ర లింగం, జూలూరి కుమార స్వామి, జూలూరు ఈశ్వరయ్య, పూరి రమేష్,, పూరి అనిల్, పాలాది సంతు, బికుమాండ్ల రాజు, జూలూరి కిరణ్, కాసం అరవింద్,లక్ష్మీనారాయణ, తోపాటు పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు మహిళలు పాల్గొన్నారు

**ఉప్పునుంతల, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :** మండలంలో దసరా ఉత్స వాల సందర్భంగా ఏర్పాటు చేసిన దేవి శరన్న నవరాత్రి ఉత్స వాలు ఘనంగా కొనసాగుతున్నాయి. దేవి శరన్నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా 5వ రోజైనా శుక్రవారం అమ్మవారు మహాలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనమి చ్చారు. మండల కేంద్రమైన ఉప్పునుంతల కోట బురుజు వద్ద నవ దుర్గా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, బీసీ కాలనీలో యువజన సంఘం ఆధ్వర్యంలో, మర్రిపల్లి మార్గంలో, కేదారేశ్వర ఆలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయంలో అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా కంసాని పల్లిలో వీర శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పెనిమిళ్ల, తాడూరు, వెల్టూరు, మామిళ్ళపల్లి, లక్ష్మాపూర్, తదితర గ్రామాలలో ఘనంగా దుర్గామాత పూజలు నిర్వహించారు.

**చిన్నచింతకుంట, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :** దేవి శరన్నవరాత్రి ఉత్స వాలు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. మండలంలోని ఆయా గ్రామాల్లోని దేవాలయాలలో దుర్గా మాతను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.మండలంలో లాల్‌కోట, దమగ్నాపూర్, ఎదులాపూర్, చిన్నచింతకుంట, అల్లీపూర్, కురుమూర్తి తదితర గ్రామాలలో దేవీ నవరాత్రి ఉత్స వాల సందర్భంగా మండపాల వద్ద మహిళలు బొడ్డెమ్మలు, బతుకమ్మలతో సందడి నెలకొంది. శుక్రవారం దుర్గామాత శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. కురుమూర్తి గ్రామంలో దేవి నవరాత్రి ఉత్స వాల సందర్భంగా అమ్మవారు శ్రీ మహాలక్ష్మి అవతారం సందర్భంగా అమ్మవారిని 5 లక్షల 25 వేల రూపాయల నోట్లతో అలంకరించారు.

**మల్దకల్ సెప్టెంబర్26, ప్రభాతవార్త;** దసరా నవరాత్రి ఉత్స వాలు 5వ రోజు వైభవంగా జరుగుతున్నాయి. మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శుక్రవారం అమ్మవారిని శ్రీ మహాలక్ష్మిదేవిగా అలంకరించి ఆలయ అర్చకులు రమేష్ ఆచారి రవి చైతన్య ప్రద్యుమ్నలు విశేష పూజలు, లక్ష్మీ, హోమాలు నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారికి నివేదన చేశారు. శుక్రవారం పూజా దాతలు మనసాని అశోక్ అండ్ సన్స్, ముత్యాల లక్ష్మయ్య అండ్ సన్స్, వేణుగోపాల్ దంపతులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షులు నాగరాజు, పట్టణ అధ్యక్షులు బాదామి శ్రీనివాసులు, వ్యవస్థాపకులు మనసాని నాగరాజు ,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**ఆత్మకూర్ సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** దేవీ శరన్నవరాత్రుల ఉత్స వాలలో భాగంగా 5వ రోజైన దుర్గామాత అమ్మవారు మహాలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చారు. ఆత్మకూరు పట్టణంలోని వాల్మీకి నగర్ లో మహాలక్ష్మి అవతారంలో దుర్గామాతను అలంకరించి మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేకించి శుక్రవారం రోజు మహాలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చినఅమ్మవారిని పట్టణంలోని ప్రముఖులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:**జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో నిర్వహిస్తున్న దసరా ఉత్స వాలలో భాగంగా 5వ రోజు వాసవి మాతను ఉత్స వ కమిటీ మహాలక్ష్మి దేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా ఉత్స వ విగ్రహానికి అనేకమంది దంపతులు విశేష అభిషేకాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉత్స వ కమిటీ అధ్యక్షులు శివకుమార్ సభ్యులతో పాటు పట్టణ ఆర్యవైశ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్కంధ మాతదేవిగా జోగులాంబ అమ్మవారు

**అలంపూర్ సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** అష్టాదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ అమ్మవారు ఐదవ రోజు స్కందమాత దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. తొమ్మిది రోజులపాటు వివిధ రూపాలలో జోగులాంబ అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వనుండడంతో శుక్రవారం రోజు స్కందమాత దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చి భక్తుల నుండి పూజలు అందుకున్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న ముఖ్యమంత్రి సోదరుడు



**అలంపూర్ సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, సోదరుడు తిరుపతిరెడ్డి కుటుంబ సమేతంగా శుక్రవారం రోజు అష్టాదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీజోగులాంబదేవి అమ్మవారిని దర్శించుకున్నారు. ముందుగా వీరికి ఆలయ ఈవో దీప్తి ఆలయ ప్రధాన అర్చకులు దిండిగల్ ఆనంద్ శర్మ,అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో అభిషేకాలు, జోగులాంబ అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అమ్మవారికి స్వామివారికి పట్టు వస్త్రాలను వారు సమర్పించారు. దేవీ నవరాత్రి ఉత్స వాలలో కుటుంబ సమేతంగా రావడం చాలా సంతోషకరమని ఆలయ అర్చకులు, పాలకమండలి సభ్యులు ఆలయ ఈవో హర్షం వ్యక్తం చేశారు.

## షార్ట్ సర్క్యూట్‌తో గొర్రెలు మృతి

**మాగనూర్, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :** మనుషులు చనిపోతే గాని పట్టించుకోరా అని కరెంట్ సిబ్బందిపై మాగనూర్ మండ లంలోని అమ్మపల్లి గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అమ్మపల్లి గ్రామంలో దూలపొల్ల కుర్వ సబెన్నకు చెందిన నాలుగు గొర్రెలు శుక్రవారం ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర షార్ట్ సర్క్యూట్‌తో చనిపోయినట్లు తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్‌దగ్గర ప్రమాదంఉందని పలుమార్లు విద్యుత్‌అధికారులకు మొరపెట్టుకున్న పట్టించు కున్న పాపనపోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా సంబంధితఆఫీసర్లు స్పందించి ప్రమాదం జరగకుండా కంచె ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.


జడ్చర్ల : తాటిచెట్టు మైసమ్మ ఆలయంలో ధనలక్ష్మి దేవి అలంకరణలో అమ్మవారు దర్శనం

## మహిళ లోకానికి ఆదర్శంగా నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ

**ఇటిక్యాల సెప్టెంబర్26, ప్రభాతవార్త;** భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తికోసం నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసి వారిని ఎదిరించి అందరికీ ఆదర్శంగా చాకలి ఐలమ్మ ప్రజల మదిలో నిలిచిందని రజక సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు లక్ష్మీ, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ విజయ్ కుమార్. జోగులాంబ గద్వాల జిల్లా నడిగడ్డ హక్కుల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు గొంగళ్ల రంజిత్ కుమార్ అన్నారు. చాకలి ఐలమ్మ 130వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం మండల పరిధి లోని ఉదండాపురం గ్రామంలో గ్రామానికి చెందిన రజక సంఘం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వీరనారి చాకలి ఐలమ్మ నిలువెత్తు విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రజక సంఘం అధ్యక్షురాలు లక్ష్మీ, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రనాయకులు డాక్టర్ విజయ్‌కుమార్,నడిగడ్డ హక్కుల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు గొంగళ్ల రంజిత్ కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు రేపల్లెకృష్ణ, జిల్లా రజక సంఘం అధ్యక్షుడు నరసింహులు, ప్రజాసంఘాల నాయకుడు ఆర్. మోహన్, అలాగే జిల్లాలోని రజక సంఘం నాయకులు ప్రజాసంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ నిలువెత్తు విగ్రహాన్ని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి మహిళ లోకానికి ఆదర్శంగా నిలిచిన వీర వనిత చాకలి ఐలమ్మ అని ఆమె చేసిన పోరాటం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాంది పలికిందని అలాగే మహిళా చైతన్యానికి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మను


చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన నాయకులు

మహిళా లోకం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అన్ని వర్గాల ప్రజలు హక్కుల కోసం పోరాడి సాధించుకోవాలని పోరాటం వల్లే హక్కులు సాధించుకోగలమని వివరించారు. మహనీయుల అడుగుజాడల్లో అందరూ కలిసి నడవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారిని రజక సంఘం కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేసి చాకలి ఐలమ్మ చిత్రపటాలను నాయకులకు బహుకరించారు.ఈ కార్యక్రమంలో మండల రజక సంఘం నాయకులు మద్దిలేటి రామ్మోహన్, గ్రామ రజక సంఘం కమిటీ నిర్వాహకులు, కుటుంబ సభ్యులు, గ్రామ మాజీ సర్పంచులు, అయ్యమ్మ దానం, నడిపేన్న, గ్రామ యువత.. మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి

**ఆత్మకూర్ సెప్టెంబర్ 26,ప్రభాతవార్త:** ప్రస్తుత సమాజంలో విద్యార్థిని విద్యార్థుల పట్ల గురువులతో పాటుగా తల్లిదండ్రులు కూడా శ్రద్ధ వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సైదులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం రోజు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రత్యేకించి ఏర్పాటుచేసిన విద్యార్థులు మరియు తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పలు విషయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినిత్యం విద్యార్థులు కళాశాలకు వెళ్తున్నారా లేదా అనేది విద్యార్థుల తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని అంతేకాకుండా కళాశాలలో విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు కొంత కఠినంగా వ్యవహరించినప్పటికీ విద్యార్థుల తల్లిదండ్రులు ఉదాసీనంగా వ్యవహరించాలని భావితరాల వారిని తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగంగా అప్పుడప్పుడు విద్యార్థుల పట్ల కొంత కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని ఆయన అన్నారు. అటు విద్యార్థుల తల్లిదండ్రులు పర్యవేక్షణ లేకపోవడం ఇటు కళాశాలలో ఉపాధ్యాయుల భయభక్తులు లేకుండా ఉంటే విద్యార్థులు చెడిపోయేందుకు ఆస్కారం ఏర్పడుతుందని ఈ విషయాన్ని తల్లి


ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపల్ సైదులు

దండ్రులు గుర్తించి ప్రతినిత్యం విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడమే కాకుండా కళాశాల బోధనా సిబ్బందికి తగిన సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పట్టణంలో గతంలో ఎన్నడు లేని విధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన విద్యార్థులు మరియు తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళనానికి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున తల్లి రావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బందితోపాటుగా బోధనేతర సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో సగరుల సత్తా చాటాలి

### సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర

**మక్తల్ టౌన్, సెప్టెంబరు 26 ప్రభాతవార్త:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సగరుల సత్తా చాటాలని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర పిలుపునిచ్చారు. నారాయణపేట జిల్లా సగర సంఘం ముఖ్యుల సమావేశం శుక్రవారం మక్తల్ లో జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర హాజరై మాట్లాడారు. నారాయణపేట జిల్లాలో సగరులు నివాసమున్న ప్రతి గ్రామంలో సర్పంచ్‌గా, ఎంపీటీసీగా పోటీ చేయాలని, పోటీ చేసే అభ్యర్థులకు రాష్ట్ర సంఘం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. బిసి కులసంఘాల నాయకులతో మాట్లాడి పరస్పర సహకారంతో ముందుకు సాగాలని సూచించారు. అక్టోబర్ 12 న జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటుకు వచ్చేనెల అక్టోబర్ 12 వ తేదీన సర్వసభ్య సమావేశం నిర్వహించాలని జిల్లా సగరసంఘం ముఖ్యులు రాష్ట్ర అధ్యక్షులతో చర్చించి


నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్న దృశ్యం

నిర్ణయం తీసుకున్నారు. అన్ని గ్రామ సంఘాల కమిటీలు ఈ సమావేశంలో నూతన జిల్లా కమిటీని ఎన్నుకోనున్నారు. జిల్లా అధ్యక్షులు డా. ఆంజనేయులు సగర అధ్యక్షతన జరిగిన రాష్ట్ర సంఘం గౌరవాధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర,జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య సగర, రామాపురం హనుమంత్ సగర, ఆంజనేయులు సగర, అనంత ప్రసాద్ శేఖర్ సగర, వెంకటేష్ సగర, రామకృష్ణ సగర,శంకర్‌సగర, మహేష్ సగర పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

### అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. రాము

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు26 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సంయుక్త కిసాన్ మోర్చా ఎస్‌కెఎం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 30న జరుగు జిల్లా సదస్సు జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం అఖిల భారత ఐక్యరైతు సంఘం ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేశారు.ఈ సందర్భంగా అఖిలభారత ఐక్యరైతు సంఘం ఏఐయుకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి రాము, సిపిఎం జిల్లాకార్యదర్శి వెంకటరామిరెడ్డిలు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వ విధానాల వల్ల దేశ వ్యవసాయ రంగం పూర్తిగా సంక్షోభానికి గురవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీసం మద్దతు ధరలను అమలు చేయడం లేదన్నారు. దేశ వ్యాప్తంగా 60 లక్షల కుటుంబాలకు పైగా ప్రతి పంటను సాగు చేస్తున్న వారికి సరైన ప్రోత్సాహకాలు పెట్టుబడిపై సబ్సిడీలు ఇచ్చి ఆదుకోవాలి.కానీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దీనికి భిన్నంగా వ్యవహరిస్తున్నది. భారత్ అమెరికా పరస్పర ఒప్పందం లో భాగంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ అమెరికా ఒత్తిడికి గురై పత్తిపై ఉన్న 11 సుంకాన్ని హద్దు చేయడం దేశ పత్తి రైతులకు గొడ్డలి పెట్టులాంటిది అన్నారు.స్వామినాథన్ సిఫారసుల ప్రకారం రైతు పెట్టుబడి పై 50 (సి2+ 50 ) కలిపి ధర నిర్ణయించాలి. ఈ రకంగా కాకుండా ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు పత్తికి కేంద్ర


కరపత్రం విడుదల చేస్తున్న దృశ్యం

ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొడవు పింజారాకానికి 8110/ రూ,,లు,మధ్యస్థ రకానికి 7710/రూలుగా నిర్ణయించడం జరిగింది. ఇది సహేతుకంగా లేదు స్వామినాథన్ సిఫారసుల ప్రకారం కనీస మద్దతు ధర పత్తికి పదివేల 775 రూపాయలు నిర్ణయించి అమలు చేయాలి. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పై ధరలు కూడా ప్రస్తుతం దేశంలో అమలు కావడం లేదన్నారు. దీనిలోభాగంగా ఈ నెల30న జిల్లా కేంద్రంలోని సంయుక్త కిసాన్ మోర్చా ఎస్‌కేయం ఆధ్వర్యంలో జిల్లా సదస్సు ఉంటుందన్నారు. ఈ సదస్సుకు ఎస్‌కెయం రాష్ట్ర నాయకులు పాల్గొననున్నారు అన్నారు.జిల్లా రైతాంగంఅధిక మొత్తంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బి.యాదగిరి, అంజిలయ్య గౌడ్, కాశీనాథ్, గోపాల్, బాల్ రాం, నరసింహ, నర్సిములు, బి.నారాయణ, ప్రశాంత్, వెంకట్రాములు, శివప్ప, అంజి, నర్సిములు ఉన్నారు.

## జిల్లా స్థాయి సాధికార కమిటీ ఏర్పాటు

**వనపర్తి, సెప్టెంబరు 26 ప్రభాతవార్త:** విచారణ ఖైదీలుగా ఉండి కోర్టు ద్వారా బెయిలు మంజూరు అయినప్పటికీ ఆర్థిక స్తోమత లేని కారణంగా హామీ పత్రం డబ్బులు చెల్లించలేని వారికి మానవతా దృక్పథంతో జైలు నుండి విడుదల చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లా స్థాయి సాధికార కమిటీని ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లాకు సంబంధించిన విచారణ ఖైదీలుగా ఉండి బెయిలు ఇచ్చినప్పటికి ఆర్థిక స్తోమత లేని కారణంగా హామీ పత్రం ఇవ్వలేని (5) మంది ఖైదీలపై జిల్లా స్థాయి సమావేశం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొనగా మిగిలిన కమిటి సభ్యులు జిల్లా ఎస్పీ రావులగిరిధర్, వనపర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి. రజనీ, మహబూబ్ నగర్ జిల్లా జైలు సూపరింటెండెంట్ రవికుమార్ వారి కార్యాలయాల నుండి


జిల్లా స్థాయి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. వనపర్తి జిల్లా నుండి మొత్తం 32 మంది మహబూబ్ నగర్ జైలులో విచారణ ఖైదీలు ఉండగా 5 మందికి బెయిలు లభించి హామీ ఇవ్వలేని వారి పై కమిటీ చర్చించింది. ఐదుగురిలో నలుగురు ఖైదీల పై తీవ్రమైన ఆరోపణలు, ఇతర కేసుల్లో పాలుపంచుకొని ఉన్నందున వారికి తప్ప కేవలం నాగమ్మ అనే మహిళా ఖైదీకి హామీ పత్రం ఫీజు మాఫీ చేసి జైలు నుండి విడుదల చేసేందుకు కమిటీ ఏకగ్రీవంగా ఆమోదించింది.ఈ సాధికార కమిటి ప్రతి నెల విచారణ చేయనున్నట్లు తెలియజేశారు.

## వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యం

### ఆర్‌ఎస్‌ఎస్ పాలమూరు విభాగ్ ప్రచారక్ దేవేందర్ రాజు

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబరు26 ప్రభాతవార్త:** వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యమని ఆర్‌ఎస్‌ఎస్ పాలమూరు విభాగ్ ప్రచారక్ దేవేందర్ రాజు పేర్కొన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ వందేళ్ల స్థాపన ఉత్స వాలలో భాగంగా ఆర్‌ఎస్‌ఎస్ సాయినగర్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక యాదవ సంఘం భవనం లో విజయదశమి ఉత్స వం జరిగింది. కార్యక్రమంలో ప్రధాన వక్తగా దేవేందర్ రాజు పాల్గొని ప్రసంగించారు. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు. హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగాసంఘము పెంపొందిస్తుందని తెలిపారు. హిందుత్వం జీవన విధానం.విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత, కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం, పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంఈఓ మద్దిలేటి, స్వయం సేవకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## కళాశాలతో అనుబంధం మెరుగవ్వాలి

### జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఊర్మిళాదేవి

**దేవరకద్ర, సెప్టెంబరు 26 ప్రభాతవార్త:** నూతన విద్యా విధానాలు అమలు చేస్తున్న ఇంటర్ బోర్డు పిటిఎంకు శ్రీకారం చుట్టింది. ఇప్పటివరకు పాఠశాలలో జరిగేతల్లిదండ్రుల సమావేశాలు, ఇప్పుడు దేవరకద్ర జూనియర్ కళాశాలలో తల్లిదండ్రులతో ఉపాధ్యా యుల సమావేశం నిర్వహించామని జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఊర్మిళాదేవి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలు,పెంపొందించడానికి కళాశాలలో మౌలిక సదుపాయాల కల్పన పై చర్చించామన్నారు. ప్రతి తల్లిదం డ్రులు విద్యార్థుల చదువుపట్ల శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య ప్రత్యక్షంగా మాట్లాడి పిల్లల హాజరు శాతం, విద్యా ప్రగతి, మానసిక ఆరోగ్య పరిస్థితిని,విద్యార్థుల ఉత్తీర్ణతశాతం పెంపు,కళాశాల అభివృద్ధికి సూచనలు, అభిప్రాయాలు ఈ సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య రంగంలో ఉన్నతంగా ఎదగాలి

### మైత్రి నగర్ నగర్ కమిటీ అధ్యక్షులు నారామోని శ్రీనివాసులు

### ఎంబిబిఎస్‌లో సీటు సాధించిన విద్యార్థికి సన్మానం

**వనపర్తి, సెప్టెంబరు 26 ప్రభాతవార్త:** అన్ని రంగాలలో కళ్ళ వైద్య రంగం చాలా ప్రాముఖ్యమైనదని, అలాంటి వైద్య రంగంలో సీటు సాధించిన మలిపెద్ది చందన. మైత్రి నగర్ కాలనీ కమిటీ అధ్యక్షులు నారామోని శ్రీనివాసులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో శ్రమతో ఎంబిబిఎస్ సీటు సాధించిన చందన ప్రతిభను ప్రశంసిస్తూ భవిష్యత్తులో వైద్యరంగంలో మరింత ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అలాగే వారి కుటుంబ సభ్యులను కూడా అభినందించారు. కాలనీ వాసులకు కూడా స్ఫూర్తిదాయకంగా నిలిచిందని కొనియాడారు. ఈ సందర్భంగా చందన తల్లిదండ్రులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి లక్ష్మీకాంత్, మైత్రి కాలనీవాసులు గౌరవ ఆర్గనైజింగ్ కార్యదర్శిలు విజయ్‌గౌడ్, సాయిరెడ్డి, రామకృష్ణ, వెంకట్, పురుషోత్తం రెడ్డి పలువురు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాల దొంగల ముఠా అరెస్ట్


ద్విచక్ర వాహనాల దొంగల ముఠా అరెస్ట్ చేసిన పోలీసులు

**మక్తల్ టౌన్, సెప్టెంబరు 26 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ముగ్గురు దొంగల ముఠాను అరెస్టు చేసి వారి నుంచి నాలుగు లక్షల విలువైన ఐదు ఫైన్ వాహనాలను స్వాధీనం చేసుకున్నట్టుగా నారాయణపేట జిల్లా డీఎస్పీ లింగయ్య తెలియజేశారు. పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ ఎన్.లింగయ్య మాట్లాడుతూ పట్టణానికి చెందిన రెహమాన్ అనే వ్యక్తి ఇటీవల ఇంటి ముందు పార్క్ చేసిన బైక్ ను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేయగా కర్ణాటకకు చెందిన దుర్గప్ప, ఎల్లప్ప ముఠాగా ఏర్పడి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో బైకులు దొంగతనం చేసి రాయచూర్ లో బైక్ మెకానిక్‌గా ఉన్న శంషోద్దీన్‌కు అప్పగించగా, ఆయన వీటిని అమ్మి పెట్టే వాడని తమ విచారణలో తెలిందని డీఎస్పీ తెలియజేశారు. ఈ సెర్చ్‌ఆపరేషన్‌లో పనిచేసిన అశోక్, నరేష్. శశి, శ్రీకాంత్ కానిస్టేబుల్స్‌ను అభినందించారు. కార్యక్రమంలో సీఐ రామలాల్, మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డిలు ఉన్నారు.

### ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్

### పేట డిపో గౌరవ అధ్యక్షులుగా హరి నారాయణ బట్టాడ్

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :** ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నారాయణ పేట్ డిపో నూతన గౌరవ అధ్యక్షులుగా హరి నారాయణ్ బట్టడ్ అధ్యక్షులు బి. వెంకట్రాములు కార్యదర్శి నాగేందర్ కోశాధికారి ఆర్. శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారుఈ సందర్భంగా హరినారాయణ్ బట్టడ్ మాట్లాడుతు తనపై నమ్మకం ఉంచి ఆర్టిసి రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పేట డిపో గౌరవ అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు విశ్రాంత ఆర్టిసి ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలుపుతు ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తనవంతుగా ఓ సైనికునిడిలా పని చేస్తానన్నారు.

## పంచాయతీ కార్మికుల వేతనాలు విడుదల చేయాలి

**నారాయణపేట, సెప్టెంబరు 26 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లాలో మూడు నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉండటంతో పంచాయతీ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వేతనాలను విడుదల చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్‌రామ్ డిమాండ్ చేశారు. శుక్రవారం అంబేద్కర్ చౌరస్తాలో నిరసన చేపట్టి అనంతరం అదనపు జిల్లా కలెక్టర్ ఎస్. శ్రీను కి వినతిపత్రం అందజేశారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మూడు రోజుల్లో ఒక నెల వేతనం వారం రోజుల్లో మిగిలిన రెండు నెలల వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు.

### జామియా మసీదు నూతన యూత్ కమిటీ ఎన్నిక

**అమరచింత సెప్టెంబర్26,ప్రభాతవార్త;** జామియా మసీద్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని మసీద్ యూత్ కమిటీ అధ్యక్షులు, అల్తాఫ్‌ఉషన్ అన్నారు. శుక్రవారం అమరచింత మండల కేంద్రంలోని జామియా మసీద్ లో సమావేశం ఏర్పాటు చేసుకొని నూతన కమిటీని ఎన్నుకున్నారు. అమరచింత జామియా మసీదు యూత్ కమిటీనూతన అధ్యక్షులుగా, అల్తాఫ్‌ఉషన్, ఉపాధ్యక్షులు, మహబూబ్ పాషా,గౌస్, జామియా మసీదు నూతన కార్యదర్శి, ఆరిఫ్, సహాయకార్యదర్శి, సమీర్,అయూబ్, కోశాధికారి, ఇమ్రాన్, కమిటీ సభ్యులు, అనీఫ్‌జహంగీర్ ఇర్ఫాన్ తహేర్, సాదిక్, అతిక్, ఆసిఫ్, ఇంతియాజ్, సమీ, అల్మాస్, సలహాదారులు, షాకీర్, సయ్యద్ జామియామసీద్ నూతన కమిటీనిమైనార్టీలు షంషీర్ శాలువాపురంతో ఘనంగా సన్మానించారు.

## గత ప్రభుత్వం అభివృద్ధి చెయ్యలే : ఎమ్మెల్యే

**చిన్నచింతకుంట, సెప్టెంబరు26 ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధిని విస్మరించిన గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించారని ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి విమర్శించారు. దేవరకద్ర మండలం మీనుగొనుపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీసర్పంచ్‌వెంకటయ్య తోపాటు మైబు, శ్రీను, గోవర్ధన్‌రెడ్డితో పాటు బిఆర్ఎస్ కార్యకర్తలు పలువురు బిజెపి కార్యకర్తలు ఎమ్మెల్యేజిఎంఆర్ సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

## ఎట్టకేలకు కుక్కల తరలింపు

**- వార్త కథనానికి స్పందన**



కుక్కలను తరలిస్తున్న డాగ్ క్యాచర్స్

**జడ్చర్ల, సెప్టెంబరు26,(ప్రభాతవార్త):** కొన్ని రోజులుగా ప్రజలను ఇబ్బంది పెడుతున్న కుక్కల సమస్యపై అధికారులు స్పందించారు. ఈనెల 23న "ప్రాణాలు పోతేనే స్పందిస్తారా..అనే శీర్షిక వెలువడిన కథనానికి స్పందించారు. కావేరమ్మపేటలో ఒకే కుక్క 17మందిని కరవడంతో పట్టణ ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. పట్టణం లోనూ కుక్కలు వందల సంఖ్యలో ఉండడం మరింత ఆందోళన కలిగిస్తున్న అంశం. ఈ విషయాలపై వార్త పత్రికలో కథనం రాయడం చర్చనీయాంశమైంది. ఈమేరకు ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి కుక్కల తరలింపుపై అధికారులకు సూచనలు చేయడంతో కమిషనర్ లక్ష్మారెడ్డి ఆదేశాలతో శనివారం డాగ్ క్యాచర్లు రంగంలోకి దిగారు. మున్సిపాలిటీ పరిధిలో కుక్కలను పట్టుకొని ఏబీసీ సెంటర్‌కు తరలించారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో కుక్కలను తరలించడం జరుగుతుందని కమిషనర్ లక్ష్మారెడ్డి తెలిపారు. పట్టణ ప్రజలు ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి, మున్సిపల్ అధికారులకు, పాలకవర్గం సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు చెబుతున్నారు.

## మహిళా ఆరోగ్యమే సమాజ ఆరోగ్యం

**తెలకపల్లి, సెప్టెంబరు 26 (ప్రభాతవార్త):** మహిళలు, పిల్లల ఆరోగ్యం మరియు పోషకాహారాన్ని మెరుగుపరచడం, మహిళలకు కేంద్రీకృత రోగనిరోధక చికిత్స ఆరోగ్య సేవలను అందించడం ద్వారా మాతృ, శిశు మరణాల రేటును తగ్గించడం లక్ష్యంగా స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలకపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి సంధ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తెలకపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. మహిళలు ఆరోగ్యవంతులుగా ఉంటే ఆ సమాజం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా 50 మందికి విజన్ టెస్టింగ్, రిఫ్రాక్టివ్ ఎర్రర్స్ (కంటి సమస్యలు) గుర్తింపు, మరియు కంటి వ్యాధుల స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు డాక్టర్ నకుల్ వర్మ, వైద్యసిబ్బంది వీర్ పాల్, అలివేలు, పువ్వు, శ్రీదేవి, శ్రవణ్ కుమార్, రవీందర్ రావు, సందీప్ రెడ్డి, రాజు, వెంకటయ్య, రామకృష్ణ, అంజనేయులు, హాజీ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్రా యాత్రికునికి సన్మానం

**భూత్పూర్, సెప్టెంబర్ 26,(ప్రభాతవార్త):** ముస్లిం పవిత్ర మక్కా-హజ్ యాత్ర ఉమ్రాకు వెళ్తున్న భూత్పూర్ పట్టణానికి చెందిన మొహమ్మద్ అబ్దుల్ నయూంను శుక్రవారం భూత్పూర్ జామియా మజీద్,మదీనా మజీద్ ఉమ్మడి మజీదుల కమిటీ సభ్యులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమిటీల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బాబా షర్ఫుద్దీన్,మొహమ్మద్ ఇక్బాల్ మాట్లాడుతూ హజ్ యాత్రలో మక్కా సందర్శనం చేసిన ప్రతి ఒక్క ముస్లింలో ఆధ్యాత్మిక మార్పు చేకూరుతుందని అన్నారు. వీరు సాధ్యమైనంతవరకు సన్మార్గంలో ఉండేందుకు ప్రయత్నిస్తారన్నారు. సన్మాన కార్యక్రమంలో మజీద్ కమిటీల సభ్యులు జహంగీర్, నయూం, ఖాసిం, యాసిన్‌లతో పాటు మండల కోఆప్షన్ మాజీ సభ్యుడు ఖదీర్ ఇతర ముస్లిం మతపెద్దలు సాబేర్, బాష, ఖదీర్, ఖాదర్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు

**సంతోషిమాత ఆలయంలో సామూహిక కుంకుమార్చన**



**జడ్చర్ల, సెప్టెంబర్ 26,(ప్రభాతవార్త):** జడ్చర్ల మున్సిపాలిటి పరిధిలోని పద్మావతి కాలనిలో సంతోషిమాత ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం అమ్మవారికి సామూహికకుంకు మార్చనతో పాటు అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి దంపతులతో పాటు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పట్టు వస్త్రాలను అందజేసిన మాజీ జడ్పిటిసి సరిత

**అలంపూర్ సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :** అష్టదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి అమ్మవారికి జోగులాంబ గద్వాల జిల్లా మాజీ జడ్పిటిసి సరిత పట్టు వస్త్రాలను ఆలయ అర్చకులు అందజేశారు. ముందుగా జోగులాంబ అమ్మవారు బాలబ్రమేశ్వర స్వామి వాళ్లను దర్శించుకోవడానికి రాగా,వీరికి ఆలయ ఇవ్వ దీప్తి ఆలయ అర్చకులు పూర్ణ కుంభముతో స్వాగతం పలికారు. అంతకంటే ముందు బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో అభిషేకాలు అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అనంతరం వీరికి ఆలయాచకులు ఆలయాల విశిష్టత గురించి వివరించారు. వీరికి ఆలయ ఈవో దీప్తి శాలువాతో సత్కరించారు.

## ఆలయాలను దర్శించుకున్న సినీ ప్రొడ్యూసర్

**అలంపూర్ సెప్టెంబర్26,ప్రభాతవార్త:** దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అష్టాదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి అమ్మవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం రోజు సినీ దర్శకుడు బండ్ల గణేష్ కుటుంబ సమేతంగా అమ్మవారి స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అంతకంటే ముందు వీరికి ఆలయ ఈవో దీప్తి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారి స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల విశిష్టతల గురించి ఆలయార్చకులు వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాల టెండర్ దరఖాస్తుల స్వీకరణ

**వనపర్తి, సెప్టెంబరు 26 ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా 36 వైన్స్ షాపుల టెండర్ ప్రక్రియకు గాను దరఖాస్తులు నిన్నటి నుంచి దరఖాస్తు స్వీకరిస్తున్నట్లు జిల్లా మద్య నిషేధ, అబ్కారీ శాఖ అధికారి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకొనే లబ్ధిదారుడు సమీకృత జిల్లా కార్యాలయంలో రూమ్ నెంబర్ 111లో దరఖాస్తుల సమర్పించాలన్నారు. దరఖాస్తు గడువు వచ్చే నెల 18 వరకు ఉందని, ఎంపిక విధానం లాటరీ పద్ధతిలో ఉంటుందని పేర్కొన్నారు. లాటరీ పద్ధతి ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు ఉంటుందని వచ్చిన 23న లాటరీలో మద్యం దుకాణాన్ని కైవసం చేసుకున్న వారికి దుకాణాన్ని లబ్ధిదారుడికి కేటాయిస్తామన్నారు. దరఖాస్తుదారుడు మూడు లక్షల రూపాయలు రుసుము చెల్లించాలన్నారు.

## సమష్టి కృషితో సహకార సంఘం అభివృద్ధి

**ఉప్పునుంతల, సెప్టెంబరు 26 ప్రభాతవార్త:** పాలకమండలి సభ్యుల సమిష్టి కృషితో సహకార సంఘం బలోపేతానికి కృషి చేస్తున్నామని డిసిసిబి డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ సత్తు భూపాల్ రావు అన్నారు. శుక్రవారం ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం సర్వసభ్య సమావేశం సింగల్ విండో చైర్మన్ సత్తు భూపాల్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సర్వసభ్య సమావేశంలో సంఘ అభివృద్ధి, భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలపై సమావేశంలో చర్చించారు. 01.04.2025 నుంచి 25.09.2025 వరకు సంఘం జరిపిన సంఘం లావాదేవీలపై సంఘ సీఈఓ కొత్త రవీందర్ రావు చదివి వివరించారు. దీంతో పాలకమండలి సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. అదేవిధంగా 01.10.2025 నుంచి 31.03.2026 వరకు సంవత్సరం అంచనా బడ్జెట్ పై సర్వసభ్య సమావేశంలో పాలక మండలి సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో డిసిసిబి డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ సత్తు భూపాల్ రావు, డైరెక్టర్లు మధు నరేందర్ రెడ్డి, సూరం నారాయణరెడ్డి, ఆలూరి శ్రీనివాసులు, మాచర్ల సాయిబాబు, కృష్ణయ్య, కదారి వెంకటమ్మ, కోట్ల వెంకటయ్య, సంఘ సీఈఓ కొత్త రవీందర్ రావు, బ్యాంకు సిబ్బంది మల్లయ్యగౌడ్, శేఖర్‌రెడ్డి, శంకర్,రజిత, శోభ, సంఘం సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలి

**ఆత్మకూర్ సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టినటువంటి ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను లబ్ధిదారులు వీలైన త్వరగా పూర్తి చేసుకోవాలని ఆత్మకూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా విజ్ఞప్తి చేశారు. శుక్రవారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని తిప్పడం పల్లి గ్రామానికి చెందిన 17 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు సంబంధించిన ప్రొసీడింగ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు ప్రభుత్వం తక్కువ ధరకే ఇసుక మరియు సిమెంటు తదితర సామాగ్రిని అందజేస్తున్న నేపథ్యంలో ఇంటి నిర్మాణాలను వీలైనంత త్వరగా పూర్తిచేసుకుని గృహప్రవేశాలు చేసుకోవాలని ఆయన సూచించారు. గత పది సంవత్సరాల కాలంలో ఉమ్మడి ఆత్మకూరు మండలానికి కొత్త ఇండ్లు మంజూరు కాకపోవడం చేత పలువురు లబ్ధిదారులు కంగారు పడుతున్న విషయాన్ని రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి దృష్టికి తీసుకువెళ్లడంతో మక్తల్‌నియోజకవర్గానికి ప్రత్యేకించి అదనంగాఇంటి నిర్మాణాలు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఎంపీడీవో శ్రీపాద ఏపీవో శ్రీరామ్ రెడ్డి మక్తల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తులసిరాజు యాదవ్ ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ ఆత్మకూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నలగొండ శ్రీనివాసులు కాంగ్రెస్ పార్టీ నాయకులు దామోదర్, వెంకటన్న, ఇర్లదిన్నె శ్రీనివాసులు, మణివర్ధన్‌రెడ్డి, గడ్డమీది అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ సంబరాలు



బతుకమ్మ సంబరాలలో మహిళలు

**భూత్పూర్, సెప్టెంబర్ 26,ప్రభాతవార్త:** బతుకమ్మ సంబరాల్లో భాగంగా శుక్రవారం భూత్పూర్ మండలం మద్దిగట్ల గ్రామంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామానికి చెందిన మహిళలు, అమ్మలక్కలూ, బాలికలు, యువతీయువకులు బతుకమ్మ కోలాటాలు, పాటలతో అలరించారు. తీరొక్క పువ్వుతో బతుకమ్మలను పేర్చి గ్రామ చావుడి వద్ద బతుకమ్మలనుంచి బతుకమ్మ పాటలు, బొడ్డెమ్మలు, కోలాటాలతో వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి దంపతలతో పాటు నాయకులు రేకులపాటి భూపతిరెడ్డి, హరియా నాయక్, వడ్డె శ్రీనివాస్, దెంది లక్ష్మీకాంత్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, టీవీ రెడ్డి, రాంరెడ్డి, తమన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**ఊట్కూర్, సెప్టెంబరు 26 ప్రభాతవార్త:** ఊట్కూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం బృహత్ తల్లిదండ్రుల, అధ్యాపకుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. విద్యార్థుల భవిష్యత్ దిశగా తల్లిదండ్రులు, అధ్యాపకులు కలసి చర్చించుకోవాల్సిన అవసరం ఉందని ఈ సమావేశం ద్వారా ప్రిన్సిపాల్ అంబాజీ స్పష్టం చేశారు. విద్యార్థుల చదువు, క్రమశిక్షణ, హాజరు, భవిష్యత్‌లో ఉన్నత విద్యా అవకాశాలు తదితర అంశాలపై తల్లిదండ్రులకు వివరిస్తూ సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాలలో బతుకమ్మ సంబరాలను విద్యార్థులు ఆనందంగా నిర్వహించారు. విద్యార్థినులు సంప్రదాయ వేషధారణలో బతుకమ్మలను అందంగా అలంకరించి పాడుతూ, ఆడుతూ సంబరాల్లో పాల్గొన్నారు. తల్లిదండ్రులు, అధ్యాపకులు విద్యార్థుల ప్రతిభను అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :** బతుకమ్మ పండుగా సంస్కృతి సాంప్రదాయలకు పట్టుకొమ్మయని, బతుకమ్మ సంబరాలను నలు దిశలో చాటలని మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ముఖ్య వక్త మ్యాడం ప్రభాకర్ సంస్కార భారతి జిల్లా అధ్యక్షురాలు జోషి హారతి గోపాలచారి అన్నారు. సంస్కార భారతి ఆధ్వర్యంలో గురువారం అర్ధరాత్రి వరకు కొనసాగిన బతుకమ్మ గీతలపై మహిళలు పోటపోటీగా చేసిన నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఉత్తమ బతుకమ్మ అలంకరణ చేసిన మహిళలకు జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మల్లేష్ దేశాయి, సంగ నర్సింహులు, శ్రీకాంత్, ఏడికె రామకృష్ణ, కళ్యాణి ప్రభాకర్, వసంత్ కుమార్, తాటి కృష్ణ, భారతి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు అధికారులు సిద్ధంగా ఉండాలి

**- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ - ఎంపీటీసీ, జడ్పిటీసీ ఎన్నికల శిక్షణ తరగతులు ప్రారంభం**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్26 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలో నిర్వహించబోయే ఎంపిటీసీ, జడ్పిటీసీ ఎన్నికలను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, ఆర్‌వోలు, ఏఆర్‌వోలకు ఎన్నికల తొలి దశ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్లు దేవ సహాయం, అమరేందర్, డిప్యూసీఓ గోపాల్ నాయక్, డిపిఓ శ్రీరాములు, తదితర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం జారీ చేసిన ప్రతి మార్గదర్శకం, నియమాన్ని కచ్చితంగా పాటించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే ప్రతి అధికారి పూర్తి అవగాహన కలిగి ఉండాలని, స్థానిక సంస్థల ఎన్నికలు బ్యాలెట్ పత్రాలతో జరుగుతున్నందున అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పక్కాగా చేసుకోవాలని తెలిపారు. నోటిఫికేషన్ వెలువడిన వెంటనే మండల ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని, నామినేషన్ల ప్రక్రియను సమయపాలనతో నిర్వహించాలని ఆయన సూచించారు. నామినేషన్ గదిలో గోడ గడియారం తప్పనిసరిగా ఉండాలని, నిబంధనలు పాటిస్తే పోలింగ్, కౌంటింగ్ సజావుగా సాగుతాయని కలెక్టర్ వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిటర్నింగ్ అధికారులే అత్యంత కీలక పాత్రధారులని కలెక్టర్ బాదావత్‌సంతోష్ స్పష్టం చేశారు. షెడ్యూల్ విడుదలైనప్పటి నుండి అభ్యర్థుల గుర్తుల కేటాయింపు వరకు పూర్తి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, సొంత నిర్ణయాలు తీసుకోకుండా ఎన్నికల నిబంధనల ప్రకారమే విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించే అధికారి పట్ల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నామినేషన్ల పరిశీలన, గుర్తుల కేటాయింపు వంటిఅంశాల్లో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. పారదర్శకతతో, సమయపాలనతో పనిచేస్తే ఎన్నికల నిర్వహణ విజయవంతం అవుతుందని ఆయనఅభిప్రాయపడ్డారు. మండల స్థాయిలో ఎన్నికల్లో పోటీ చేస్తే అభ్యర్థులకు నామినేషన్ పత్రాల ప్రక్రియలను అవగాహనతో నింపేలా ప్రతి మండల కేంద్రంలో ఒక అవగాహన కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని సూచించారు. మాస్టర్ ట్రైనర్స్ అందించే ఎన్నికల శిక్షణ తరగతుల ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఈ శిక్షణ తరగతుల్లో డిఆర్డిఏ అదనపు పిడి రాజేశ్వరి, ఆర్డీవోలు, ఎంపీడీవోలు, వివిధ శాఖల అధికారులు, ఎన్నికల శాఖ సిబ్బంది, పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## అప్రమత్తంగా ఉండాలి

**- లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి**

**- అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్ ఆదేశం**



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న మధుసూదన్‌నాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు26,ప్రభాతవార్త:** జిల్లాలో కురుస్తున్న ఓమోస్తరు నుండిభారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్, ఆర్.డి.ఓ, తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించి తగు సూచనలు చేశారు లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని, నీట మునిగే అవకాశం ఉన్న లోతట్టుప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు మండల స్థాయి పోలీస్, విద్యుత్, గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి గ్రామాలలో విద్యుత్ పోల్ లను ముట్టుకోకుండా ప్రజలను, గొర్రెల కాపరులు తమ గొర్రెలనువర్ష పరీవాహక, లోతట్టు ప్రాంతాలకు తీసుకెళ్లకుండా అప్రమత్తం చేయాలని, గ్రామంలో విస్తృత ప్రచారం గావించి ప్రజలకు జాగ్రత్తలు తెలుపాలని సూచించారు గ్రామాలలో పాడుబడ్డ ఇళ్ళలో నివాసం వున్న వారిని, వర్షం వలన కూలిపోవడానికి సిద్ధముగా వున్న ఇళ్ళనుంచి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. ఎక్కడైనా చెరువులు నిండి ప్రవహిస్తే ప్రమాదపు సూచికలు ఏర్పాటు చేసి ఎవరు అక్కడికి వెళ్ళకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారుప్రజలు అత్యావసరం పని వుంటే మాత్రమే బయటకు రావాలని సూచించారు.

## కురుస్తున్న వర్షాలకు కూలిన ఇల్లు



వర్షాలకు పెద్ద వార్వాల్ గ్రామంలో కూలిన ఇల్లు

**గండీడ్ సెప్టెంబర్26, ప్రభాతవార్త;** గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గండీడ్ మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామాల్లో చెరువులు, కుంటలు నిండి పొంగిపొర్లుతున్నాయి. కురుస్తున్న వర్షాలకు గండేడ్ మండలం పెద్దవార్వాల్ గ్రామానికి చెందిన నీరటి అంజయ్య కు చెందిన ఇల్లు కూలిపోయింది. ఇల్లు కూలిన సమయంలో ఇంట్లో కుటుంబ సభ్యులు అందరూ ఉన్నప్పటికీ ఎలాంటి ప్రాణా నష్టం జరగలేదు. కుటుంబ సభ్యుల వంట సామాగ్రి, బట్టలు, ఇతర వస్తువులు కూలిన ఇంట్లో ఉండడం వల్ల కుటుంబ సభ్యులు ఆర్థికంగా నష్టపోయారు.

## జీవితమే కాదు..దేహము కూడా ప్రజాసేవకే

**కామ్రేడ్ పుట్ట వరలక్ష్మి పార్థవ దేహాన్ని మెడికల్ కళాశాలకు అందజేత**

**సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లి**

**వనపర్తి, సెప్టెంబరు26 ప్రభాతవార్త:** సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పుట్ట ఆంజనేయులుసతీమణి పుట్ట వరలక్ష్మి అకాల మరణం పార్టీకి, తమ కుటుంబసభ్యులకు తీరనిలోటు. కామ్రేడ్ పుట్ట వరలక్ష్మి మృతదేహాన్ని జన విజ్ఞాన వేదిక చొరవతో కుటుంబ సభ్యు లు తన శరీరమంతా వైద్య విద్యార్థుల పరిశోధన కోసం దానం చేయాలనే గొప్ప నిర్ణయాన్ని సీపీఎం, వనపర్తి మెడికల్ కళాశాల వైద్య బృందం ప్రశంసించింది. శుక్రవారం వరలక్ష్మీ మృతదేహానికి సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ ,రాష్ట్ర నాయకత్వం, పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శులు, ప్రజాసంఘాల నేతలు తదితరులు నివాళులు అర్పించారు. అనంతరంవనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల అనాటమీ డిపార్టుమెంట్ హెడ్ ప్రొ॥ డా"డేవిడ్, ఆయన బృందానికి పార్థివ దేహాన్ని అప్పగించారు. ఈ రకంగా అప్పగించడాన్ని మెడికల్ కళాశాల విద్యార్థులు కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## భీమా నది తాకిడికి నీట మునిగిన పంట పొలాలు



ఉధృతంగా ప్రవహిస్తున్న భీమా నది

**కృష్ణ, సెప్టెంబరు26 ప్రభాతవార్త:** కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల్లో కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు భీమా నది ఉధృతంగా ప్రవహిస్తుంది. గత నాలుగు రోజులుగా నది ప్రవాహం పెరుగుతుండడంతో తీర ప్రాంతాలైన సుకుర్ లింగంపల్లి, కుసుమూర్తి గ్రామ నది అంచున ఉన్న భూముల్లో వరి పంటలు నీటిలో మునిగాయి. మహారాష్ట్రలోని భీమా నదిపై నిర్మించిన ఉజ్జయిని, సన్నతి ఆనకట్టలకు పరీవాహక ప్రాంతంలో నిరంతరం కురుస్తున్న వర్షాల కారణంగా భారీగా వరద నీరు వచ్చి చేరడంతో, 3 లక్షల 70 వేల క్యూసెక్కుల అదనపు నీటిని నదిలోకి విడుదల చేస్తున్నట్లు అధికారులు హెచ్చరిక జారీ చేశారు. దీంతో భీమానది రోజురోజుకు ఉగ్ర రూపం దాలుస్తూ ఉధృతంగా ప్రవహిస్తూ కృష్ణానదిలోకి పోటెత్తుతుంది. దీంతో కృష్ణ నది కూడా ఉధృతంగా ప్రవహించి జూరాలకు చేరుతుంది.

## మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించాలి

**జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను**

**నారాయణ పేట, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం జరిగిన యాంటీ నార్కోటిక్ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీను మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. గంజాయి సాగు జరిపే రైతులపై చట్టపరమైన చర్యలతో పాటు సంక్షేమ పథకాలు రద్దు చేస్తామని హెచ్చరించారు. జిల్లా విద్యా సంస్థలన్నింటిలో యాంటీ డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. డిఎస్పి నల్లపు లింగయ్య మాట్లాడుతు ఇప్పటికే మక్తల్ ఊట్కూర్‌లో కేసులు నమోదు చేశామని తెలిపారు. పోలీస్ ఎక్సైజ్ వ్యవసాయ విద్య, వైద్య శాఖలు సమన్వయంతో మాదకద్రవ్యాల నిర్మూలనలో కృషి చేయాలని అధికారులు సూచించారు.

## అత్యవసరమైతే తప్పా..బయటకు రావొద్దు

**- ఎస్పీ జానకీ సూచన**

**- మహబూబ్‌నగర్‌లో లోతట్టు ప్రాంతాల సందర్శన**

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు26,ప్రభాతవార్త:** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వరద పరిస్థితులపై జిల్లా ఎస్పీడి.జానకి సమీక్షించారు. గురువారం అర్ధరాత్రి నుండి నిరంతర వర్షాలు కురుస్తుండటంతో మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా వాగులు, చెరువులు పొంగిపొర్లుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎస్పీ స్వయంగా పరిస్థితులను పరిశీలించారు. మహబూబ్‌నగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్త చెరువు పరివాహక ప్రాంతాలను సందర్శించి, నీటి వృద్ధిని సమీక్షించి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు చేపట్టాలని సూచనలు జారీ చేశారు. జిల్లా స్థాయి అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించినరాబోయే మూడు రోజులుఅతి భారీవర్షాలు ఉంటాయని హెచ్చరించి,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ స్పందనతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా, రెస్క్యూ,రిలీఫ్ చర్యల్లో పోలీస్ అధికారులు, మున్సిపల్, రెవెన్యూ మరియు ఇతర శాఖల సమన్వయం అత్యంత కీలకమని గుర్తుచేశారు. మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్‌రెడ్డి, డిఎస్పి వెంకటేశ్వర్లు, వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలి

**- మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు26, ప్రభాతవార్తః** మహబూబ్ నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ డి. జానకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ రైతు ఉద్యమంలో ప్రత్యేక స్థానం సంపాదించారని, ఆమె స్ఫూర్తితో సమాజంలో మహిళల పాత్ర మరింత బలోపేతం కావాలి" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ సురేష్ కుమార్, శ్రీనివాసులు, రుక్మిణి భాయి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, రామ్‌రెడ్డి, ఆర్ఐలు కృష్ణయ్య, నగేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు చికెన్ వ్యర్థాల టెండర్

**జడ్చర్ల, సెప్టెంబరు26,ప్రభాతవార్త:** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని చికెన్/మటన్/చేపల షాపుల నుంచి వచ్చే వ్యర్థాల సేకరణకు సంబంధించి శనిఆరం టెండర్ నిర్వహిస్తున్నట్లు జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్థిక సంవత్సరం 2025-26నకుసంబంధించి ఉదయం 11:00 గంటలకు పురపాలక కార్యాలయం జడ్చర్లలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు.

## కలెక్టరేట్‌లో బతుకమ్మ సంబురాలు

**మహబూబ్‌నగర్, సెప్టెంబరు26,ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి పూజ చేసి బతుకమ్మ ప్రారంభించి మహిళాఉద్యోగులతో బతుకమ్మ ఆడారు. సమావేశం లో కలెక్టరేట్ రెవెన్యూ ఉద్యోగులు, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో పర్యాటన దినోత్సవం

**- డీపీఆర్వో శ్రీనివాస్**

**మహబూబ్‌నగర్, సెప్టెంబరు26,ప్రభాతవార్తః** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం ప్రపంచ పర్యాటక దినోత్సవం నిర్వహిస్తున్నట్లు జిల్లా పర్యాటక అధికారి శ్రీనివాస్ తెలిపారు. ఉదయం11 గంటలకు కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో నిర్వహించే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,స్థానిక శాసనసభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.

## 29న భూత్పూర్ పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం

**భూత్పూర్, సెప్టెంబర్ 26,ప్రభాతవార్త:** భూత్పూర్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం(పీఏసీఎస్) మహాజన సర్వసభ్య సమావేశం ఈ నెల29న ఉదయం 11గంటలకు పీఏసీఎస్ సమావేశ మందిరంలో ఉంటుందని పీఏసీఎస్ అధ్యక్షుడు కదిరే అశోక్‌రెడ్డి, సీఈఓ రత్నయ్యలు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశంలో ఈ ఏడాది ఏప్రిల్ ఒకటవ తేది నంచి ఈ నెల 29వతేదీ వరకు ఆరునెలల సంఘంజమ-ఖర్చుల ఆమోదం, తేదీ 29-09-2025 నుంచి వచ్చే ఏడాది మార్చి 31వరకు అంచనా బడ్జెట్ ఆమోదం వంటి ముఖ్య అంశాలు సభ్యుల అనుమతితో చర్చించి ఆమోదించడం జరుగుతుందని, సభ్యులు సమావేశానికి సకాలంలో హాజరు కావాలని వారు కోరారు.

## వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్**

**లింగాల, సెప్టెంబరు 26 ప్రభాతవార్త:** వాతావరణ సూచన ప్రకారం భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని జీల్గుపల్లి గ్రామ శివారులోని ఉధృతంగా పొంగుతున్న వాగును పరిశీలించారు. ఈసందర్భంగా ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ భారీ వర్షాల నుంచి అతిభారీ వర్ష సూచన ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. శిథిలావస్థలో ఉన్న భవనాల్లో నివసించకూడదని, వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహించే సమయంలో ప్రజలను, వాహనదారులను అటువైపుగా వెళ్లకూడదని గ్రామస్తులకు సూచించారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్‌డే కార్యక్రమం

**శ్రీరంగాపూర్, సెప్టెంబరు26 ప్రభాతవార్త :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మోజస్ మాట్లాడుతూ కళాశాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు మౌలిక వసతుల గురించి వివరించడం జరిగింది. విద్యార్థుల కొరకు బస్సు లేని గ్రామాలకు సొంత ఖర్చుతో ఆటో ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా అధ్యాపక బృందం సొంత ఖర్చులతో మధ్యాహ్న క్రరీ కార్యక్రమం ఏర్పాటు చేశామని దాతల సహకారంతో విద్యార్థులకు సంవత్సరం మొత్తం భోజనం ఏర్పాటు చేశామని తెలియజేయడం జరిగింది. విద్యార్థుల గైర్హజరుపై అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధచూపి వారి ఇంటికి వెళ్లి విద్యార్థులను కళాశాలకు వచ్చే విధంగా వారిబంగారు భవిష్యత్తు గురించి విద్యార్థులకు తల్లిదండ్రులకు వివరించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి సూచనలు సలహాలు తీసుకొని కళాశాల అభివృద్ధి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తామని ప్రిన్సిపాల్ తెలియజేశారు. సైన్స్ విద్యార్థులకు ఫిజిక్స్ ఆర్ట్స్ విద్యార్థులకు క్లాట్ తరగతులు, సిఎ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సమావేశంలో కళాశాల బోధన సిబ్బంది బోధనేతర సిబ్బంది విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## హమాలీలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

**నారాయణ పేట, సెప్టెంబరు26 ప్రభాతవార్త :** నారాయణపేట పౌరసరఫరాల శాఖలో పనిచేస్తున్న హమాలీలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ ఎస్.శ్రీను అన్నారు. దసరాపండుగ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల సంస్థలోని ఎంఎల్ఎస్ పాయింట్‌లో పనిచేస్తున్న 36 మంది హమాలీలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఒక్కొక్కరికి రూ.7,500 హమాలీ బోనస్ ఒక్కొక్కరికి 6 మీటర్ల యూనిఫాం వస్త్రం అలాగే రూ.900 స్వీట్ అలవెన్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.